ప్రజాశక్తి

సోమవారం 9 అక్టోబర్ 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

మచిలీపట్నంలో వెలిసిన అక్రమ నిర్మాణం

అవినీతికి 'ప్లానింగ్' !

- కార్పొరేషన్ స్థలాల ఆక్రమణ
- యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు
- మామూళ్ల మత్తులో అధికార యంత్రాంగం

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

మచిలీపట్నం నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగంలో అవినీతి అక్రమాలకు అంతులేకుండా పోతోంది. సిబ్బంది, అధికారుల అక్రమార్జనకు అలవాటుపడిపోయారనే ఆరోపణలు వినవస్తున్నాయి. కాసులిస్తే చాలు నిబంధనలను తుంగలో తొక్కి అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చేస్తున్నారు. ప్లానింగ్ విభాగంలో పేరుకుపోయిన అవినీతి నగర పాలక సంస్థ స్థలాలు, పార్కుల అక్రమణలకు ఊతమిస్తున్నాయనే విమర్శలున్నాయి. నగర పాలక సంస్థలో ఇటీవల అక్రమణలు, అతిక్రమణలు పెరిగిపోవడం దీనికి నిదర్శనంగా నిలుస్తుంది.

మచిలీపట్నం నగరపాలక సంస్థ 13వ డివిజన్ నోబుల్ కాలేజీ సమీపంలో రూ. కోట్లు విలువచేసే పార్కు స్థలాన్ని అక్రమించి వరుసగా షాపులు నిర్మించారు. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించారు. దీనిపై స్థానికంగా నివసించే వ్యక్తి హై కోర్టును ఆశ్రయించారు. పార్కు స్థలం అక్రమణలను తొలగించాలని కేసు నంబర్ 1022కు సంబంధించి 2022 మార్చి 2వ తేదీన హై కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. ఏడాదిన్నర అవుతున్నా స్థలం స్వాధీనానికి అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. జడ్పీ సెంటర్ కార్నర్‌లోని రజకుల చెరువు ఆక్రమణలకు గురయింది. దుకాణాలు నిర్మించి అద్దులకు ఇస్తున్నారు. గుమ్మటాల చెరువు గతంలోనే ఆక్రమణకు గురయింది. (మిగతా 6లో)

ప్రకృతి వ్యవసాయానికి ఆదరణ

- ఎన్టీఆర్ జిల్లాలో ఆసక్తి కనబరుస్తున్న రైతులు
- ఈ ఏడాది ఏడు వేల హెక్టార్లలో విస్తీర్ణం
- విభజన అనంతరం ఊపందుకున్న సాగు

ప్రజాశక్తి-విజయవాడ ప్రతినిధి

ఎన్టీఆర్ జిల్లాలో ప్రకృతి వ్యవసాయం పట్ల ఆదరణ పెరుగుతోంది. సాగు విస్తీర్ణం పెరగడంతో పాటు రైతులు కూడా పెద్దఎత్తున దీనికి ఆకర్షితులవుతున్నారు. వరితో పాటు వివిధ రకాల కూరగాయలు, చిరు ధాన్యాల పంటలు ఈ విధానంలో సాగు చేస్తున్నారు. దాదాపు పది వేల మందికి పైగా రైతులు ఏడు వేల హెక్టార్లలో ప్రకృతి వ్యవసాయం పంటలు పండిస్తున్నారు.

ఫేజుల వారీగా విస్తరణ

రాష్ట్ర విభజన అనంతరం ప్రకృతి వ్యవసాయం ఊపందుకుంది. ఫేజుల వారీగా కార్యక్రమాలు నిర్వహిస్తూ సాగు విస్తీర్ణం పెంచాలని నిర్ణయించారు. 2016-17లో ఫేజ్ 1 కింద రెడ్డిగూడెం మండలంలో ఐదు గ్రామాల్లో దీని ప్రస్థానం ప్రారంభించారు. నాగలూరు క్లస్టర్ కింద 395 రైతులు 94.90 హెక్టార్లను సాగులోకి తెచ్చారు. ఫేజ్ 2 కింద 2017-18లో నాలుగు మండలాలు, నాలుగు కస్టర్లకు విస్తరింప చేశారు. ఫేజ్ 3 కింద 2018-19లో అదనంగా మరో 11 మండలాల్లోని 12 క్లస్టర్లు, 12 గ్రామాలకు వ్యాపింప చేశారు. ఇదే ఏడాదికి ప్రకృతి వ్యవసాయం సాగు మొత్తం 16 మండలాల పరిధిలోని 17 క్లస్టర్లు, 42 గ్రామాలకు పెరిగింది. మూడు ఫేజుల్లో దాదాపు 25 వేల మంది రైతులకు ప్రకృతి (మిగతా 6లో)

స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ తలశిల రఘురాం, సిపి కాంతి రాణా టాటా

సిఎం పర్యటనా ఏర్పాట్లు పరిశీలన

- నేడు ఐజిఎంసి స్టేడియంలో వైసిపి ప్రతినిధుల సభ
- విజయవాడలో ట్రాఫిక్ మళ్లింపు

వార్త 6లో

దసరాకు ఇబ్బందుల్లేకుండా పారిశుధ్య పనులు

- రోజుకు మూడు షిఫ్టులు... వెయ్యి మంది కార్మికులు
- టెండర్ల ప్రక్రియకు నేటితో గడువు పూర్తి
- విఎంసి సిఎంఒహెచ్ డాక్టర్ పి.రత్నావళి

ప్రజాశక్తి-విజయవాడ

దసరా సందర్భంగా దుర్గగుడి పరిసర ప్రాంతాల్లో యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం ముఖ్య అధికారి (సిఎంఒహెచ్) డాక్టర్ పి.రత్నావళి తెలిపారు. దుర్గా ఘాట్, కృష్ణవేణి, పద్మావతి ఘాట్లు, ఆర్టీసి బస్‌స్టేషన్ పరిసర ప్రాంతాలో పరిశుభ్రతకు యాత్రికులు సహకరించాలని కోరారు. దసరా నేపథ్యంలో పారిశుధ్య మెరుగదలకు తీసుకుంటున్న చర్యలపై ఆమె 'ప్రజాశక్తి'కి ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్రశ్న: దసరా సందర్భంగా ఎంత మంది కార్మికులను కేటాయిస్తున్నారు?

పారిశుధ్య నిర్వహణకు మూడు షిఫ్టుల్లో పని చేసేందుకు వెయ్యి మంది డైలీవేజ్ కార్మికులను కేటాయించడం జరుగుతుంది. విఎంసికి చెందిన ప్రజారోగ్య విభాగం అధికారులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తారు. ఉదయం షిఫ్టులో 375 మంది, మధ్యాహ్నం 375 మంది, రాత్రి షిఫ్టులో 250 మంది కార్మికులు పని చేస్తారు. దుర్గగుడి దిగువన పరిసర ప్రాంతాలు, ఘాట్స్ తదితర 25 ప్రదేశాల్లో (మిగతా 6లో)

ధరల అదుపులో ప్రభుత్వాలు విఫలం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబూరావు
- వినతులు వింటూ... భారాలపై నిరసనలు తెలుపుతూ ముందుకు సాగిన 'ప్రజా పోరుబాట'

ప్రజాశక్తి-విజయవాడ

పెరిగిన గ్యాస్, పెట్రోల్, విద్యుత్, నిత్యావసర సరుకుల ధరలతో ఇబ్బందులు పడుతున్నాం.... ఇంటి పన్నులూ పెరిగాయి... వీటికి తోడు చెత్త పన్ను రూపంలో భారాలు మోపుతున్నారు... ఇళ్లు, ఇళ్లస్థలాల సమస్య తీరడంలేదు... అంటూ ప్రజలు సిపిఎం నాయకుల ఎదుట తమ సమస్యలను ఏకరువు పెట్టారు. 'సెంట్రల్ నియోజకవర్గ అభివృద్ధి - ప్రజా సమస్యల పరిష్కారం' కోసం సిపిఎం చేపట్టిన ప్రజా పోరుబాట రెండో రోజు ఆదివారం విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ 62, 63 డివిజన్లలో సాగింది. ఈ సందర్భంగా అధిక ధరలపై ప్రకాష్‌నగర్ సెంటర్‌లో నిరసన తెలిపారు. విద్యుత్ మీటర్ ఉందని టైలర్స్‌కిచ్చే రూ.10 వేలు ఇవ్వడంలేదని వీరనాగయ్య, జరిమానాలు అధికమవ్వడంతో రాబడి తగ్గి ఆటో నడుపుకోవడం కష్టంగా ఉందని ఆటో డ్రైవర్ పూర్ణ, చెత్త తీసుకెళ్లడానికీ పన్ను వేస్తున్నారని, విద్యుత్ బిల్లులు రూ.450 నుంచి 1150 వరకు పెరిగాయని ఎల్‌బిఎస్ నగర్‌కు చెందిన వెంకటకిషోర్... ఇలా హాకర్స్ దగ్గర నుంచి చిరు వ్యాపారుల వరకు వారి సమస్యలను నాయకుల దృష్టికి తీసుకొచ్చి ఆవేదన వ్యక్తం చేశారు.

అధిక ధరలపై సింగ్‌నగర్‌లో నిరసన తెలుపుతున్న ప్రజలు, సిపిఎం నాయకులు

భారాలకు వ్యతిరేకంగా ఉద్యమించండి : బాబూరావు

62, 63 డివిజన్లలో పాదయాత్ర సందర్భంగా వివిధ సెంటర్లలో ప్రజలనుద్దేశించి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడారు. గ్యాస్ ధర దగ్గర నుంచి ఇతర నిత్యావసర ధరలను తగ్గించడంలో కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. మోడీ తన తొమ్మిది సంవత్సరాల పాలనా కాలంలో రూ.400 ఉన్న గ్యాస్ ధరను అమాంతంగా రూ.1200 పెంచేసి, ప్రజల (మిగతా 6లో)

ధర్మకర్త మండలి సమావేశం

పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ధర్మకర్త మండలి చివరి సమావేశం ఆదివారం చైర్మన్ ఛాంబర్‌లో ఆలయ కార్యనిర్వహణాధికారి డిప్యూటి కలెక్టర్ కె.రమేష్ నాయుడు అధ్యక్షతన జరిగింది. చివరి సమావేశంలో దేవస్థానం తరపున మాసపత్రిక, ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామ దేవతలకు శ్రావణ పట్టి దేవస్థానం నుండి సమర్పించటం వంటి పలు అంశాలపై పాలకమండలి చర్చించి రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ అనుమతులకు పంపించేందుకు తీర్మానం చేశారు. అనంతరం ఆలయ పాలకమండలి పదవి కాలం ముగిసినందున ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో సత్కరించి నూతన వస్త్రాలు ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ చెన్న కేశవరావు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేశానని, తమ పాలక మండలికి సహాయ సహకారాలు అందించిన ఆలయ అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు, వివిధ శాఖల అధికారులకు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఈ వైకుంఠరావు ఎఈ రాజు, వేద పండితులు అర్చకులు పాల్గొన్నారు.

చిట్టిబాబుకు నివాళులు

ప్రజాశక్తి-గంపలగూడెం: మండలం పరిధిలో గల ప్రముఖ ఆర్య వైశ్యులు కొత్తగుండ్ల చిట్టిబాబు మృతి చెందడంతో తిరువూరు మాజీ ఎమ్మెల్యే దిరిశం పద్మజ్యోతి ఆదివారం సాయంత్రం చిట్టిబాబు కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా వైసిపి సీనియర్ నాయకులు రామమోహన్ థియేటర్ యజమాని గొర్ల రామిరెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలను పద్మజ్యోతి కలిశారు.

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సిఐ

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణ పరిధిలోని రౌడీ షీటర్ లకు నందిగామ పట్టణ పరిధి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హనీష్, ఎస్సై పండు దొర ఆదివారం కౌన్సిలింగ్ ఇచ్చారు. పట్టణంలోని రౌడీ షీటర్లందరినీ ప్రవర్తనలను మార్చుకొని సమాజంలో మంచివారుగా తనకోసం తన కుటుంబం కోసం మంచి వ్యక్తులుగా మారి ఏ విధమైన గొడవలు లేకుండా ఎవరితో గొడవలు పెట్టుకోకుండా సత్ప్రవర్తన కలిగి మంచి నడవడిక ఏర్పరచుకొవాలని కోరారు. సమాజంలో మంచి వాళ్ళుగా మంచి ప్రవర్తన కలిగి ఉండాలని రౌడీషీట్లకు సూచించారు.

దుర్గమ్మను దర్శించుకున్న కేంద్ర మంత్రి మీనాక్షి లేఖి

ప్రజాశక్తి - వన్‌టౌన్

దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి మీనాక్షి

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను కేంద్ర సాంస్కృతిక మరియు ఎఫైర్స్ శాఖ సహాయ మంత్రి మీనాక్షి లేఖి ఆదివారం దర్శనార్థం శ్రీ అమ్మవారి ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. శ్రీ అమ్మవారి దర్శనానంతరం వీరికి వేదపండితులు వేద ఆశీర్వచనము చేయగా ఆలయ అధికారులు అమ్మవారి ప్రసాదములు శేషవస్త్రం అందజేశారు.

వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలి

వడ్డే శోభనాద్రీశ్వరరావు

మాట్లాడుతున్న వడ్డే శోభనాద్రి శ్వరరావు

ప్రజాశక్తి - మైలవరం : ప్రభుత్వ విధానాల ఫలితంగా రైతులు వ్యవసాయ రంగం నుండి బయటకు వెళ్లిపోయే పరిస్థితులు నెలకొన్నాయని ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ప్రజలకు తినటానికి తిండి కూడా దొరకదని కావున వ్యవసాయరంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. అఖిలభారత రైతు వ్యవసాయ కూలీ సంఘం ఆధ్వర్యంలో కనీస మద్దతు ధర చట్టం, కార్పొరేట్ల దాడి నుండి వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలని ఆదివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతుల రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రముఖ శాస్త్రవేత్త స్వామినాథన్ సిఫార్సు చేసిన సి2౦50ను చట్టబద్ధం చేసే వరకు ఉద్యమించాలన్నారు. రైతులకు రుణమాఫీ చేయాలని కేంద్రానికి విన్నవిస్తే రైతుల గురించి పట్టించుకోకుండా కార్పొరేట్లకు 16 లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేశారని అన్నారు. నవంబర్ 26, 27, 28 తేదీల్లో విజయవాడలో జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఐక్యమస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.గిరీష్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఎఐకెఎంఎస్ ప్రధాన కార్యదర్శి శంకర్ ఘోష్, రాష్ట్ర సలహాదారులు బిఎస్ అమర్నాథ్, రాష్ట్ర అధ్యక్షులు వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నాగ ముత్యాలు, రంగనాయకులు రైతులు పాల్గొన్నారు.

వైసిపికి అనుకూలంగా చట్టాలు అమలు:బుద్దా

మాట్లాడుతున్న టిడిపి నాయకులు బుద్దా వెంకన్న

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక్కో పార్టీకీ ఒక్కోలా చట్టాలు ఎపీలో మాత్రమే అమలవుతున్నాయని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న విమర్శించారు. ఆదివారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ విశ్వాసం లేని కొడాలి నాని చంద్రబాబు, అతని కుటుంబ సభ్యుల మీద ఎన్ని వాగినా వారిపై కేసులు ఉండవు, అరెస్టు చేయరని, వారి వ్యాఖ్యలను తప్పు పడితే మాత్రం మాపై కేసులు పెడతారని ఆందోళన వ్యక్తం చేశారు. హరికృష్ణ నా ప్రాణం అనే నానీ ఆయనతో లేకుండా 2004లో టీడీపీలోకి ఎందుకు వచ్చాడన్నారు. చంద్రబాబుతో పనులు చేయించుకున్న సినీ పరిశ్రమ కూడా ఈ కేసులో ఖండించాలని అన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం నాయకులు సాదరబోయిన ఏడుకొండలు, ఉమ్మడి చంటి, కొట్టేటి హనుమంతరావు, గుర్రం కొండ, బెవర జోగేష్ తదితరులు పాల్గొన్నారు.

'జగనన్నే ఎందుకు కావాలి'

ప్రజాశక్తి - గంపలగూడెం : ఈ రాష్ట్రానికి జగనన్నే ఎందుకు కావాలి అనే అంశంపై తిరువూరు ఎమ్మెల్యే కె.రక్షణ నిధి తోటమాలలో ఉన్న జిబిఆర్ శుభకార్యాల వేదికలో నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాల్లో ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో, ప్రతి ఇంటికి సంక్షేమం, అభివద్ధి, కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ విషయాలను ప్రతి వీధిలోను ఓటర్లకు తెలియజేయాలని అన్నారు. ఈ పనులు జగన్ నిర్వహించినందువల్లే మళ్ళీ ఈ రాష్ట్రానికి జగన్ అన్నే కావాలని అంటున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పిటిసి, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ రక్షణనిధి

వినాయక నిమజ్జనం

జగ్గయ్యపేట: పట్టణంలోని 22వ వార్డు మిట్ట గూడెంలో శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవాలయం వద్ద గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని నిమజ్జన ఊరేగింపు కార్యక్ర మంలో టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ నాగరాజు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

2 వేలమందికి అన్నదానం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక వన్‌టౌన్‌లోని ఆర్.ఆర్. అప్పారావు వీధి, రమణయ్య కూల్ డ్రింక్ షాప్ సమీపంలోని సాయిబాబా సత్సంగ మందిరం ఆధ్వర్యంలో ఈనెల 1వ తేదీ నుండి 8వ తేదీ ఆదివారం వరకు సాయి నాధుని శరత్‌బాబుజీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2 వేల మందికి అన్నదానం నిర్వహించారు.

సమావేశానికి హాజరైన ఉద్యోగులు

సస్పెన్షన్ ఎత్తివేయాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఏపీ ఎంఎంయూ 104 ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆదేశాల ప్రకారం ఆదివారం ఎన్టీఆర్ జిల్లా సభ్య సమావేశం ఇబ్రహీంపట్నంలో జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్‌రావు, జిల్లా ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో 104 రాష్ట్ర అధ్యక్షులు విఆర్ ఫణికుమార్ జాయింట్ సెక్రెటరీ సందీప్ కుమార్ పాల్గొన్నారు. సిఐటియు నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అక్రమ సస్పెన్షన్‌ని వెంటనే ఎత్తివేయాలి. తిరిగి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పిఎఫ్ ఈఎస్ఐ.అమలు చేయాలని, ఉద్యోగులపై అక్రమ వేధింపులు ఆపాలని తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా 104 ఎంఎంయు కమిటీ జిల్లా అధ్యక్షులు వాసు ప్రధాన కార్యదర్శి వి.రాజేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బియ్యం బస్తాలు ఇస్తున్న రాజు సోలంకి

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నిరుపేద కుటుంబానికి ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం వాణిజ్య విభాగం అధ్యక్షులు సోలంకి రాజేంద్ర కుమార్ జైన్ (రాజు సోలంకి) ఆర్థిక సాయం అందచేశారు. విజయవాడ లంబాడిపేట కొండపై ఉంటున్న నిరుపేదలైన ఎరుకల కుటుంబం అనారోగ్యంతో బాధపడుతుంటే వారి కుటుంబానికి అపన్న హస్తం అందిస్తూ తన సొంత నిధులతో ఆ కుటుంబానికి రెండు నెలలకు సరిపోను బియ్యం, నిత్యావసర వస్తువులు రాజు సోలంకి అందించారు. సోలంకికి కుటుంబీకులు ధన్యవాదాలు తెలిపారు.

26 రోజులుగా టిడిపి దీక్షలు

ప్రజాశక్తి - మైలవరం : చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ చేస్తున్న రిలే నిరాహార దీక్షలు మైలవరంలో ఆదివారం 26వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షా శిబిరాన్ని సందర్శించి నిమ్మరసం నుంచి దీక్షలు విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోమటి సుధాకర్ రావు, వెల్లడం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు వేంరెడ్డి కష్ణారెడ్డి, పత్తిపాటి ప్రభాకర్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు :** తిరువూరు ఫ్యాక్టరీ సెంటర్లో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష 26వ రోజు ఆదివారం కూడా కొనసాగింది. ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్తు, మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామి దాసులు దీక్ష ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి తిరువూరు పట్టణ అధ్యక్షులు బొమ్మసాని ఉమా మహేష్, నాయకులు రాజవరపు శ్రీనివాసరావు, వాకదాని లక్ష్మీనారాయణ, నాళ్లా సురేంద్ర ఉన్నారు. **వన్‌టౌన్ :** చంద్రబాబు విడుదల కోరుతూ ఆదివారం 25వ రోజు పశ్చిమ నియోజకవర్గ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ 52వ డివిజన్ అధ్యక్షులు ఆళ్ళ మోహనరావు , ప్రధాన కార్యదర్శి గోలి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్ నందం భవాని ప్రసాద్,డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు జరిగాయి. క్లస్టర్ ఇంచార్జి నందం భవాని ప్రసాద్, ఆళ్ళ మోహనరావు, పల్లంటి గంగాధర్, బండి వెంకట రమణ, ఈపి కేశవరావు, గంటా రాజు, రామకష్ణ పాల్గొన్నారు.

మైలవరంలో...

జగ్గయ్యపేట: "బాబుకి తోడుగా ఒక నియంత పై పోరాటం కోసం మేము సైతం రిలే నిరాహార దీక్షలు" కార్యక్రమంలో భాగంగా గత 30 రోజులుగా పట్టణంలో జరుగుతున్న నిరాహార దీక్ష శిబిరంలో ఆదివారం వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు ఆధ్వర్యంలో మక్కపేట గ్రామ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మల్లెల శివ సారథ్యంలో మక్కపేట గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున దీక్ష చేపట్టారు. **నందిగామ :** తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలలో భాగంగా 26వ రోజు కొనసాగుతున్నాయి. ఆదివారం దీక్షల్లో కూర్చున్న వీరులపాడు మండలం నాయకులు, కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సంఘీభావం తెలిపారు. వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు స్పందన

ప్రజాశక్తి-విజయవాడ : జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని పింగళి వెంకయ్య స్పందన సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10: 30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ యస్.ఢిల్లీ రావు ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10 గంటలకు స్పందన కార్యక్రమానికి హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.డివిజన్, మండల, గ్రామ వార్డు సచివాలయాల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలు తమ అర్జీలను గ్రామ,వార్డు సచివాలయం, మండల, డివిజన్ స్థాయిలోనూ సమర్పించ వచ్చునని తెలిపారు .

ఆర్థిక సాయం

ప్రజాశక్తి-విజయవాడ : అగ్నిప్రమాద బాధితులకు కృష్ణలంక 22వ డివిజన్ కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డితో కలిసి తూర్పు నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి దేవినేని అవినాష్ నేతృత్వంలో ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. కృష్ణలంక 22వ డివిజన్ లో శనివారం జరిగిన షార్ట్ సర్క్యూట్ అగ్నిప్రమాదంలో నూతక్కి టేకులమ్మ ఇల్లు పూర్తిగా దగ్ధమవ్వడంతో...వైసిపి తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ రూ. 10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గాంధి కో- ఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ జోగారాజు పాల్గొన్నారు.

వీరపనేనిగూడెంలో గ్రావెల్ అక్రమ తవ్వకాలు

ప్రజాశక్తి-గన్నవరం : ఎమ్మెల్యే పేరును అడ్డం పెట్టుకుని గన్నవరం మండలం వీరప నేని గూడెం పరిధిలో ఉన్న పారిశ్రామిక వాడ ఏరియాలోని గ్రావెల్ కొండలను లూటీ చేస్తున్నారని గ్రామస్తులు విమర్శిస్తు న్నారు. నిన్న మొన్నటి వరకు తెలుగుదేశంలో చక్రం తిప్పిన వ్యక్తులు ఇప్పుడు రంగు మార్చినట్లుగా ప్రచారం చేసుకుంటూ ఎమ్మెల్యే అనుచరులమంటూ అడ్డగోలు తవ్వకాలకు శ్రీకారం చుట్టారనే ఆరోపణలు ఉన్నాయి. సర్పంచ్ భర్త కీలకంగా ఈ తవ్వకాలు సాగిస్తున్నట్లుగా చెప్పన్నారు. ఈ అక్రమ తవ్వకాలకు అడ్డే లేకుండా పోతుందని స్థానికులు, విమర్శిస్తున్నారు. అక్రమ సంపాదనకు అలవాటు పడిన కొంతమంది రాజకీయ నాయకులు, వ్యక్తులకు గ్రావెల్ కాసుల వర్షం కురిపిస్తుంది. అధికారుల అండదండలతో అక్రమ తవ్వకాలు యదేచ్ఛగా జరిగిపోతున్నాయనే విమర్శలు ఉన్నాయి. అంతకుముందు గ్రామంలోని చెరువులో మట్టిని తినేసి జేబులు నింపుకున్నారని విమర్శలు ఉన్నాయి. మైనర్ ఇరిగేషన్ అధికారులు చిన్నపాటి అనుమతి ఇస్తే.. దానిని అడ్డం పెట్టుకొని చెరువునే కొల్లగొట్టేస్తున్నారని రైతులు చెప్పారు. మట్టి యదేచ్ఛగా తరలిపోతుంటే చర్యలు తీసుకునే నాథుడే కరువయ్యాడు. అదేమని సంబంధిత అధికారులను ప్రశ్నిస్తే మట్టి దొంగలను సమర్థిస్తూ వారిని వెనకేసుకురావడం జరుగుతోందని గతంలో రైతులు తెలిపారు. ఇప్పుడు మాఫియా కన్ను క్వారీ పై పడింది. ఇష్టానుసారంగా గ్రావెల్ ని తరలించుకుపోతున్నారని ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు. క్వారీలో పెడుతున్న పెద్ద పెద్ద గోతుల వల్ల భవిష్యత్తులో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అంటున్నారు. గోతుల్లోకి నీరు చేరితే ఆ గోతుల్లో పడి మనుషులు మరణిస్తారని, అందువల్ల అధికారులు తవ్వకాలను పరిశీలించాలని చెబుతున్నారు ఎవరూ పట్టించుకోవడం లేదు. రెవెన్యూ అధికారులు మాకేం సంబంధం లేదని తేగేసి చెబుతున్నారు. రబ్బీసును ప్రైవేటు భూముల్లోకి తోలుకొని జేబులు నింపుకుంటున్నారని ఇందులో వైసిపి, టిడిపి నాయకులు గా చలామణి అవుతున్న వ్యక్తుల పాత్ర ఉందని గ్రామస్తులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఎమ్మెల్యే పేరును అడ్డం పెట్టుకుని అక్రమంగా మట్టిని అమ్ముకుంటున్నారని రైతులు చెబుతున్నారు. అంతా సర్పంచ్ భర్తకు తెలుసునని అంటున్నారు.ఎమ్మెల్యే చెప్పారని అందుకే రబ్బీస్ తరలిస్తున్నారని చెప్పడం ఆశ్చర్యాన్ని గురి చేసింది. శాఖాపరమైన అనుమతులు లేవు. అయినా రెవెన్యూ విఆర్వోలు అటు కేసి కన్నెత్తి చూడడం లేదు. ఇలా పాపం తలా పిడికెడు అన్న వ్యవహారం ఎక్కడ కొనసాగుతుందని ప్రజలు అంటున్నారు. ప్రజా ప్రతినిధులే ప్రోక్లైన్లు ట్రాక్టర్లు కొనుగోలు చేసి ఇష్టానుసారంగా అక్రమ తవ్వకాలు సాగిస్తున్నారని అంటున్నారు. ఇప్పటికైనా ఈ అక్రమ రబ్బీస్ దొంగల పై చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

అక్రమంగా తోలుతున్న గ్రావెల్

జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయం మార్పు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రస్తుతం కృష్ణ జిల్లా కలెక్టరు కార్యాలయ ఆవరణలో ఉన్న జిల్లా ఉప ఉపాధి అధికారి కార్యాలయంను గవర్నమెంట్ ఆసుపత్రి రోడ్ లోని నోబుల్ కళాశాల ఎదురుగా ఉన్నా లిసోడా బీడీ కార్మిక అసోసియేషన్ హాలులి లోకి మారుస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి దేవరపల్లి విక్టర్ బాబు ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. అక్టోబర్ 9 సోమ వారం నుండి ఆ శాఖ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు అయన తెలిపారు. కాబట్టి ఉద్యోగులు నిరుద్యోగులు విషయాన్ని గమనించాలని అని అయన విజ్ఞప్తి చేశారు.

ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలతో సత్ఫలితాలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్(కృష్ణా) : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కృష్ణా జిల్లాలో సెప్టెంబర్ నెల 30వ తేదీ నుండి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్య శిబిరాలను సజావుగా నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలందరి ఆరోగ్యం పరిరక్షించడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమాన్ని సంకల్పించిందని, దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదల ఇంటి గడప వద్దకే కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 5,53,642 ఇళ్లకు గాను 3,74,837 ఇళ్లకు ఏఎన్ఎంలు వెళ్లి ఆరోగ్యపరమైన స్క్రీనింగ్ పరీక్షలు పూర్తి చేయడం జరిగిందన్నారు.జిల్లాలో గత సెప్టెంబర్ నెల 30వ తేదీ నుండి ఈనెల 7 వ తేదీ వరకు నిర్వహించిన 144 వైద్య శిబిరాలకు 72,209 మంది ప్రజలు హాజరుకాగా అందులో 32,294 ,మంది పురుషులు, 39,915 మంది మహి ళలు, 4,199 మంది పాఠశాల విద్యార్థులు ఉన్నారు. వీరందరికీ వైద్యులు పరీక్షించి అవసరమైన మందులు ఉచితంగా అందజేస్తున్నారు. అంతేకాకుండా వీరిలో 1,485 మంది గర్భిణీ స్త్రీలు, బాలింతలు వైద్య పరీక్షలకు హాజరయ్యారు. అలాగే 15,023 మంది కంటి పరీక్షలకు హాజరు కాగా వారిలో అవసరమైన 3, 966మందికి కంటి అద్దాలు కూడా ఉచితంగా పంపిణీ చేశారన్నారు. వైద్య శిబిరంలో 231 మంది సాధారణ వైద్యులు, 113 మంది ప్రత్యేక వైద్యులు వైద్య సేవలు అందించారన్నారు.కాబట్టి జిల్లాలోని ప్రజలందరూ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని కలెక్టర్ పి.రాజాబాబు కోరారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-ఉయ్యూరు : పరిసరాలు పరిశుభ్రతపై అవగాహన కల్పించడం ద్వారా ప్రజారోగ్యానికి పాటు పడుతున్న స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయమని ఉయ్యూరు నగరపంచాయతీ కమిషనర్ పి.వెంకటే శ్వరరావు అన్నారు. లయన్స్ వరల్డ్ సర్వీస్ డే లో భాగంగా ఉయ్యూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛభారత్ - స్వచ్ఛ సేవాకార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఉయ్యూరు ఇంగ్లీషు మీడియం సూల్, అమరవాణి స్కూల్ విద్యార్థులతో కలిసి క్లబ్ సభ్యులు స్వచ్ఛభారత్ అవగాహన ప్రదర్శన నిర్వహించి పారిశుధ్య కార్మికులతో కలిసి రోడ్లు ఊడ్చి శు భ్రపరిచారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం పారిశు ధ్యకార్మికులు చేస్తున్న విధినిర్వహణకు పరిసరాల పరిశు భ్రంగా ఉంచి ప్ర జలు సహకరించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మెరుగైన ప్రజారోగ్యం, ప్రగతి ప్రయాణం సాధ్యమని క్లబ్ జిల్లా ట్రెజరర్ నూకల సాంబశివరావు అన్నారు. పరిశుభ్రత, పచ్చదనం పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా పాటించాలని సూచించారు. పచ్చదనం, పరిశుభ్రతలో విద్యార్థులను భాగస్వాములు చేయడం అవసరమని, ప్రజల్లో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు దోహద పడుతుందని క్లబ్ అధ్యక్షుడు ఎండి ఇస్మాయిల్ అన్నారు. క్లబ్ కార్యదర్శి నల్లా శ్రీనివాసరావు, ట్రెజరర్ పూర్ణ కిషోర్ కుమార్, ప్రతినిధులు రావులపల్లి సుధాకర్, కుటుంబరాజు, నెల్లి రాంబాబు, దిన వహి ప్రసాద్, ఎంకె బాబు, పీవీ నాగరాజు, విశ్రాంత ఉపాధ్యాయుడు హసన్ పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మతు చేయాలి

పాడైన రహదారులు చూపిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండలం చిన్నాపురం దిగువనున్న గ్రామాల రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ విమర్శించారు. తుమ్మల చెరువు,తుమ్మల పాలెం,సత్యానారాయణపురం, వాడపాలెం, విడి పురం భవాని పురం,కెపిటి పాలెం, మాలకాయలంక,కమ్మ వారి చెరువు, కోన తదితర గ్రామాల రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని గ్రామాల్లో నివసించే ప్రజలు ప్రతిరోజు ఇబ్బందులకు గురవుతూ ఉన్నారని గుంతల మధ్య అక్కడక్క రోడ్లు ఉన్నాయని వర్షం వస్తే రోడ్లన్నీ చెరువులుగా మారి ప్రమాదాలకు నెలవుగా మారాయని అన్నారు. అనేకమంది ప్రమాదాలకు గురై గాయాల పాలయ్యారని అనేక వాహనాలు ప్రమాదాలకు గురవుతున్న అధికార యంత్రాంగం స్పందించకపోవడం దారుణమని వాపోయారు. కలెక్టర్ వెంటనే స్పందించి యుద్ధ ప్రాతికిన రోడ్ల మరమ్మత్తు చేపట్టాలని స్థానిక గ్రామాల ప్రజలతో కలిసి రామకృష్ణ డిమాండ్ చేశారు.రాబోయే జనసేన,టిడిపి ప్రభుత్వంలో రోడ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని రామకృష్ణ చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు, మండల నాయకులు,ఇన్చార్జిలు కర్రి మహేష్, బావిరెడ్డి మురళి, తోట రాజేష్, కర్ర రామకృష్ణ,గాంధీ, కోలపల్లి గణేష్ పాల్గొన్నారు.

వేంపాడులో 'ఆరోగ్యసురక్ష'

మెడికల్ కిట్లు ఇస్తున్న శేషగిరిరావు

ప్రజాశక్తి..ఉంగుటూరు(గన్నవరం) : ఉంగుటూరు మండలంలోని వేంపాడు గ్రామంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల ప్రత్యేక అధికారి ఫణి ధూర్జటి, శేషగిరిరావు, వైద్యాధికారులు డాక్టర్ బి. శిరీష, డాక్టర్ మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురు జూదరుల అరెస్టు

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల జగనన్న కాలనీలో చిత్తులాట ఆడుతున్నట్లు ఎస్ఐ శ్రీనివాసుకు అందిన సమాచారం మేరకు పోలీసు సిబ్బంది జూదరులపై దాడి చేశారు. ఈ సందర్భంగా ఎస్సై కుడిపూడి శ్రీనివాసు మాట్లాడుతూ చిత్తులాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను ఆదివారం అరెస్టు చేయడంతో పాటు రూ.1,660ల నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఘంటసాల పోలీసు స్టేషన్ పరిధిలో చిత్తులాట, పేకాట, కోడిపందాలు, జూదాలు, ఆడేవారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. స్టేషన్ పరిధిలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని మండల ప్రజలను ఎస్సై శ్రీనివాసు కోరారు.

నివాళులర్పిస్తున్న దృశ్యం

గుండెపోటుతో దేవస్థానం ఉద్యోగి మృతి

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి పంచాయతీ శివారు రావివారి పాలెం నవీన్ నగర్ గ్రామానికి చెందిన మోపిదేవి వెంకటేశ్వరరావు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో ఉద్యోగం చేస్తున్నాడు. ఆదివారం ఆయన గుండెపోటుతో మృతిచెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.మృతదేహానికి ఆలయ సూపరింటెండెంట్ బొప్పన సత్యనారాయణ పూలమాలవేసి నివాళులర్పించారు. తరువాత మట్టి ఖర్చులు నిమిత్తం పదివేల రూపాయలు మతిని భార్య నాగమల్లేశ్వరికి అందించారు. ఆయనతోపాటు దేవస్థాన సిబ్బంది వచ్చి నివాళులర్పించారు. టిడిపి నాయకులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, దేవస్థానం ఉద్యోగస్తులు, గ్రామస్తులు వెంకటేశ్వర మతదేహానికి నివాళులర్పించారు.

విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం

ప్రజాశక్తి మచిలీపట్నంరూరల్ : ప్రపంచ దేశాలలో కంప్యూటర్ విస్తరణకు స్థాపనకు భారత దేశ యువత పునాదిరాళ్లు అని మచిలీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ టీ. పెద్దిరాజులు అన్నారు. ఆదివారం రాజ్ ఇన్ఫో సొల్యూషన్స్ కాన్వొకేషన్ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులు అందరూ కచ్చితంగా కంప్యూటర్ పై పరిజ్ఞానం కలిగి ఉండా లన్నారు. మారుతున్న కాలానుగుణంగా ప్రతీ కంప్యూటర్ తో అనుసంధానం అయిపోయిందని తెలియజేశారు. భారతదేశ భవిష్యత్తు నేటి యువత భుజస్కందాలపై ఉందని, యువత సక్రమ మార్గంలో దిశా నిర్దేశం చేసుకొని ప్రయాణం చేయాలని అన్నారు. మచిలీపట్నంలో కొన్ని వందల మందికి కంప్యూటర్ పై డిగ్రీలు అందజేస్తున్న రాజ్ ఇన్ఫో సొల్యూషన్స్ అధినేత ఒల్లి రాజేష్ నీ పెద్దిరాజులు అభినందించారు. ఈ సందర్భంగా ఈ ఏడాది డిగ్రీలు పూర్తి చేసుకున్న 300 మందికి సర్టిఫికెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఒల్లి మధుసూదన్ రావు దంపతులు, కంప్యూటర్ అధ్యాపకులు సంస్థ విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

షాదీఖానా అభివృద్ధిపై చర్చకు సిద్ధం

ప్రజాశక్తి-గుడివాడ : పేద ముస్లింల పెళ్ళిలకు అతి తక్కువ ధరకు షాదీ ఖానలో అవకాశం కల్పించి అభివృద్ధి చేస్తుంటే వైసీపీకి చెందిన కొంత మంది నాయకులు పనులు అడ్డుకోవడమే కాకుండ కమీటి సభ్యులపై లేనిపోని ఆరోపణలు చేయడం హేయమైన చర్య అని షాదీ ఖానా కమిటీ అధ్యక్షా, కార్యదర్శిలు మహ్మద్ ఖాసీం(అబూ), షేక్ ఇబ్రహీంలు అన్నారు. ఆదివారం స్థానిక ముబారక్ సెంటర్లోని నైజంపేటలోని ఇబ్రహీం స్వగృహంలో షాదీ ఖాన కమీటి సభ్యులు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ షాదీ ఖానా విషయంలో వైసీపీ పైనార్టీ నాయకుల బహిరంగంగ చర్చకు వస్తే తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సమావేశంలో కమీటి సభ్యులు అబ్దుల్ మున్వర్, ఎండి అబ్దుల్ బాషా, అబ్దుల్ నసీమ్ పాల్గొన్నారు.

సమాజ శ్రేయస్సు కోసమే విజ్ఞాన కేంద్రాలు

సిఐటియు రాష్ట్ర నాయకులు డి.వి.కృష్ణ

ప్రజాశక్తి- వత్సవాయి : సమాజ శ్రేయస్సుకోసమే విజ్ఞాన కేంద్రాలున్నాయని సిఐటియు రాష్ట్ర నాయకులు డివి కృష్ణ అన్నారు. అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రజలకు సేవ చేస్తూ విద్యా, ఉపాధి, సాంస్కృతిక, రంగాల్లో శిక్షణ ఇస్తూ ముందుకు వెళ్తున్నాయని ఆయన అన్నారు. వత్సవాయి మండల కేంద్రంలో బొగ్గవరపు వెంకటేశ్వర్లు విజ్ఞాన కేంద్రం బివివికె భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో స్థల దాతలు డాక్టర్ పులిపాటి చంద్రశేఖర్, పుష్పవతి దంపతులు శిలాఫలకం ఆవిష్కరించారు. ట్రస్ట్ చైర్మన్ సిహెచ్ హనుమంతరావు అధ్యక్షతన సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో డి.వి.కృష్ణ మాట్లాడారు. యువతీ ,యువకులకు స్వయం ఉపాధి కోసం విజ్ఞాన కేంద్రం పనిచేస్తుందని ఇటువంటి నిర్మాణానికి ప్రజలందరూ మనిషి, మనిషికి ఒక ఇటుక తెచ్చి నిర్మాణంలో పాలుపంచుకోవాలని కోరారు. స్థలదాతలైన పులిపాటి చంద్రశేఖర్, పుష్పవతి దంపతులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బొగ్గవరపు వెంకటేశ్వర్లు కుమారుడు హనుమంతరావు, విజయలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. అనంతరం బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం బాధ్యులు క్రాంతి కుమార్ మాట్లాడుతూ కులమతాలకు, ప్రాంతాలకు, వర్గాలకు వైశ్యమ్యాలకు, అసమానతులకు అతీతంగా విజ్ఞాన కేంద్రం పనిచేస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా సిహెచ్.హనుమంతరావు మాట్లాడుతూ విజ్ఞాన కేంద్రానికి సహాయ సహకారాలు అందించిన వారికి

కార్యక్రమానికి హాజరైన వక్తలు

ధన్యవాదాలు తెలియజేస్తూ సమాజానికి ఉపయోగపడే ఇటువంటి కార్యక్రమంలో ప్రజలందరూ విరివిగా పాల్గొని సహాయ సహకారాలు సూచనల సలహాలు అందించాలని కోరారు. ట్రస్ట్ కమిటీ సభ్యులు బొగ్గర వెంకట రాజారావు మాట్లాడుతూ సమాజానికి ఇటువంటి ఆ విజ్ఞాన కేంద్రం అవసరం ఉందని తెలిపారు. ట్రస్ట్ కమిటీ సభ్యులు బి.రాము మాట్లాడుతూ శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన అందరికి ధన్యవాదాలు తెలియజేస్తూ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కమిటీ సభ్యులు ఎం.చంద్రశేఖర్, టి.రమేష్ బి.రాము, కె.వెంకటేశ్వర్లు, వత్సవాయి ఎంపీపీ కే.రమాదేవి భూక్య రాజా, కే.వెంకటేశ్వర్లు టి.రాంబాబు కే.కొండయ్య, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు సిహెచ్ సైదులు, జి.రామారావు, కె.వెంకటేశ్వర్లు జి.వెంకటేశ్వర్లు,షేక్.నగుల్ మీరా, పి.కోటేశ్వరరావు కే.పటేల్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్థిక సాయం అందించిన దాతలందరినీ ట్రస్ట్ కమిటీ ఆధ్వర్యంలో సత్కరించారు.

మాట్లాడుతున్న ఎల్.గంగాధర్

చెకుముకి సంబరాలను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - తిరువూరు : విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు పెంచడానికి జనవిజ్ఞానవేదిక ప్రతి ఏటా చెకుముకి సైన్స్ సంబరాలను నిర్వహిస్తుందని జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.గంగాధర్ తెలిపారు. తిరువూరులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం రాత్రి జరిగిన జెవివి సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 18న పాఠశాల స్థాయిలో చెకుముకి పరీక్ష జరుగుతుందని, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో చదివే 8, 9,10వ తరగతుల విద్యార్థులు పాల్గొనొచ్చన్నారు. కాబట్టి అధిక సంఖ్యలో విద్యార్థులు చెకుముకి సైన్స్ సంబరాల్లో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జెవివి ప్రతినిధులు ఎం.సుధాకర్, డి.సుదర్శన్, ఎం.నాగేంద్ర ప్రసాద్, బి.సైదులు, ఎం.రాంప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్గానిక్ లైవ్‌ఫిష్ మార్కెట్ ప్రారంభం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణం చందాపురం బైపాస్ రోడ్డు పెట్రోల్ బంకు పక్కన వి జి ఎన్ గ్రూపునకు చెందిన ఆర్గానిక్ లైవ్ ఫిష్ మార్కెట్‌ను ఆదివారం నందిగామ కెవిఆర్ కాలేజ్ పిజికల్ డైరెక్టర్ వాసిరెడ్డి నాగేశ్వరరావు ప్రారంభించారు. నిర్వాహకులు ఎన్.వీరబాబు మాట్లాడుతూ ఎటువంటి సైడ్ ఎఫెక్ట్ లేని సహజసిద్ధంగా పెంచిన ఆర్గానిక్ లైవ్ చేపలు అతి తక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. మా వద్ద శుభ్రత, నాణ్యత, మన్నికైన కొర్రమేను, రాగిండి, బొచ్చా ఆర్గానిక్ చేపలు, కారు చౌకగా దొరుకుతాయన్నారు. ఫోన్ చేసి ఆర్డర్ చేసినా ఆర్డర్ డెలివరీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి జి ఎన్ గ్రూప్ నిర్వాహకులు శ్రీనివాస్ రాజు, ప్రముఖ న్యాయవాది జాఫర్, జర్నలిస్టు సంఘాల నాయకులు ఎవి నారాయణ, పఠాన్ మీరా హుస్సేన్, అధ్యాపకులు ఖాసిం, విన్నిత్ మార్కెటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిలువ ప్రతిష్ట వార్షికోత్సవం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిధిలోని జగ్గవరపు గుట్ట (రూపాంతరపు కొండ) పైన సిలువ ప్రతిష్ట 20 వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ఇరవై సంవత్స రాలకు పూర్వం ఈ కొండపై ఏర్పాటు చేసిన సిలువ ప్రతిష్ట వలన గొప్ప వర్షం కురవడంతో జరిగిన అద్భుతాన్ని గుర్తు చేసుకుంటూ జరిగే ఈ వేడుకలను రెవరెండ్ జి విశ్వనాథ్ ప్రార్థన చేసి ప్రారంభించారు. అనంతరం డీనరీ చైర్మన్ కలపాల బాబురావు దైవ సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఫ్లాట్ ఇప్పిస్తానంటూ మోసం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పేదవారికి మున్సిపల్ కార్పొరేషన్ వారు నిర్మించిన కబేళా జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం కాలనీలో ఖాళీగా వున్న ఫ్లాట్ ఇప్పిస్తామంటూ ఓ మహిళతో పాటు ఇరువురు వ్యక్తులు మోసగించారంటూ టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం రాత్రి కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు చిట్టినగర్, రాయప్ప రాజు వీధిలో చిన్ని నరసింహారావు నివాసం ఉంటున్నారు. ఇతని భార్య విఎంసిలో పనిచేస్తుంది. వైఎస్ఆర్ కాలనీలో నివాసం వుండే నిమ్మల అన్నపూర్ణ అనే ఆమె పరిచయమై మున్సిపల్ కార్పొరేషన్‌లో పెద్ద పెద్ద ఆఫీసర్లు తెలుసనీ, నగరపాలక సంస్థకు చెందిన వైఎస్ఆర్ కాలనీ, కబేళా, వాంబే కాలనీలలో నిర్మించిన జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం కాలనీలో తెల్ల రేషన్ కార్డు ఉంటే డబ్బులు కడితే ఫ్లాట్ ఇప్పిస్తామని, దానికి మొత్తం రూ. 3.5 లక్షలు అవుతుందని అన్నపూర్ణ చెప్పడంతో నమ్మి రూ. 3 లక్షలు ఒకసారి, రూ. 50 వేలు మరోసారి నరసింహారావు కట్టాడు. జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం బిఎస్‌యుపి లబ్ధిదారులకు సమాచారం లేఖ అను పేరు మీదుగా ప్రాజెక్ట్ మేనేజర్. హౌసింగ్ సేల్ సంతకంతో కూడిన ఫ్లిప్, నకిలీ పత్రాలు ఇచ్చింది. దానిలో లబ్ధిదారుని పేరు క్రింద నరసింహారావు పేరు కూడా ఉంది. కమిషనర్ సంతకంతో ఉన్న ఫ్లిప్ ఒకటి ఇచ్చింది. అంతేగాక అన్నపూర్ణ కేదారేశ్వరిపేటలో నివాసం ఉండే ఎస్‌కె అబీబ్ మరియు వైఎస్ఆర్ కాలనీలో నివాసం ఉండే ఎస్‌కె లాల్ అహ్మద్ అలియాస్ బాబా బాజీ పరిచయం చేసి, వీరి ద్వారా మీకు ఇల్లులు వస్తాయని నమ్మబలికారు. దీనిపై బాధితుడు నరసింహారావు విచారణ చేయగా, ఇందులో మరికొంతమంది వద్ద నుండి కూడా కోట్లాది రూపాయలు వసూలు చేసి, ఇళ్ల కేటాయించకపోవటంతో బాధితులు టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

టూటౌన్ సిఐ సుబ్రహ్మణ్యం వివరణ :

టూటౌన్ సిఐ సుబ్రహ్మణ్యంను ఈ కేసు విషయమై 'ప్రజాశక్తి' వివరణ కోరగా జక్కంపూడి, వైఎస్ఆర్ కాలనీ, కబేళా, వాంబే కాలనీలలో జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎంకు చెందిన ఖాళీగా ఉన్న ఫ్లాట్లను హబీబ్, చికెన్ కొట్టు లాలా బాజీబాబా అలియాస్ బాబీతో పాటు అన్నపూర్ణ అనే మహిళ కలిసి ఓ గ్యాంగ్‌గా ఏర్పడి ఈ మోసాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. అయితే తమ వద్దకు 25 మంది వరకు బాధితులు వచ్చి ఫిర్యాదు చేశారని. ఇందులో సుమారు 100 మంది వరకు బాధితులు ఉన్నారని, వారి వద్ద నుంచి రూ. 2 కోట్లు వరకూ వసూలు చేసినట్లు తెలిపారు. ఒక్కొక్క ఫ్లాటు మూడు లక్షల 50 వేల వరకూ వసూలు చేసినట్లు చెప్పారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి విచారణ చేపట్టామని తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - రెడ్డిగూడెం: మండల కేంద్రం కొత్త రెడ్డిగూడెం శివారు గ్రామం దగ్గర విస్సన్నపేట మార్గంలో శుక్రవారం వేకువజామున రేషన్ బియ్యం అక్రమ తరలింపును అడ్డుకున్నారు. మైలవరం నుండి మీని లారీల ద్వారా అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న విషయాన్ని పాత్రికేయులు ఇచ్చిన సమాచారం మేరకు రెడ్డిగూడెం ఎస్ఐ శ్రీను తన సిబ్బందితో కలిసి మార్గం మధ్యలో లారీని వెంబడించి రెడ్డిగూడెం గ్రామ శివారు కొత్త రెడ్డిగూడెం ఊరు సమీపంలో అక్రమ రవాణాను అడ్డుకున్నారు. రెడ్డిగూడెం ఎస్ఐ శీను తెలిపిన వివరాల మేరకు.. మైలవరం నుండి మినీ లారీ ద్వారా అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు సమాచారం అందిందని ఆ మేరకు తమ సిబ్బందితో దాడులు నిర్వహించగా రెడ్డిగూడెం ఊరు శివారు సమీపంలో మినీ లారీని అడ్డుకున్నామన్నారు. ఈ లారీలో సుమారు రెండున్నర టన్నులు (3200 కేజీలు) రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. అక్రమ రవాణాకు పాల్పడిన సూత్రధారులు రేషన్ మాఫియా చేస్తున్న

అక్రమంగా తరలిస్తున్న బియ్యం పట్టుకున్న పోలీసులు

వ్యక్తి పెద్దిరెడ్డి రామచంద్రరావు, ఏలూరు జిల్లా చాట్రాయి మండలం చిన్నంపేట గ్రామానికి చెందిన చింతకాయల గురునాథం అనే వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు పూర్తి వివరాలు సేకరిస్తున్నామన్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని ప్రస్తుతం పోలీస్ స్టేషన్‌లోనే ఉంచినట్లు రెడ్డిగూడెం ఎస్ఐ శ్రీను తెలిపారు.

పుస్తక ప్రదర్శనలో విద్యార్థులు

పుస్తక ప్రదర్శన

గవర్నర్ పేట : ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పౌర గ్రంధాలయ శాఖ ఉత్తర్వుల ప్రకారం ప్రతీ నెలా మొదటి ఆదివారం పుస్తక ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా పుస్తక ప్రదర్శన నిర్వహించారు. విజ్ఞానం, ఆధ్యాత్మికం, జాతీయ నాయకుల చరిత్రలు, శాస్త్రజ్ఞుల జీవిత చరిత్రలు, కథలు, కవితలు, నిఘంటువులు, మొదలగు అన్ని రకాల పుస్తకాలు ప్రదర్శించారు. అనంతరం చదవటం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల చేత పుస్తకాలు చదివించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రంథాలయ అధికారి కె.రమాదేవి, సిబ్బంది జె.శంకర్, కుమార్, ఫణి బాబు పాల్గొన్నారు.

వెండి బహూకరణ

పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి ఏలూరు జిల్లా, కైకలూరు మండలం, వడర్లపాడు గ్రామానికి చెందిన వడుపు తులసిరామ ఆనంద్ కూమర్ దంపతులు 00.1. 635 గ్రామాల వెండిని ఆదివారం ధర్మకర్తల మండలి చైర్మన్ ఇంజం చెన్న కేశవరావు, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి తిరుమలేశ్వరరావుకు విరాళంగా అందజేశారు. అనంతరం దాతలకు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి, స్వామి వారి శేష వస్త్రాలు ప్రసాదాలు, వేద పండితులచే ఆశీర్వచనాలు అందించారు.. **వన్‌టౌన్ :** వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి తరుపున ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు దంపతులు, ట్రస్ట్ బోర్డు సభ్యులు పట్టువస్త్రాలు సమర్పించేందుకు దేవస్థానం చేరుకోగా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, కార్యనిర్వహణాధికారి ఎ.వెంకటేశుఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు దంపతుల, ధర్మకర్తల మండలి వారు, ఆలయ అధికారులు పట్టువస్త్రాలతో వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించారు.

షాదీఖానా నిర్మాణమయ్యేనా...?

నందిగామలో షాదిఖానా భవనం కూల్చి వేసిన స్థలం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలో షాదీ ఖానా నిర్మాణం అభివద్ధికి నోచుకోవడం లేదు. నందిగామ పట్టణంలో సుమారు 12 వేలకు పైగా ముస్లిం మైనార్టీలున్నారు. రెండు దశాబ్దాల కిందట గత ప్రభుత్వంలో ఈద్గా స్థలంలో షాదిఖానా నిర్మించారు. నందిగామ పట్టణానికి దూరంగా ఉందని షాదిఖానా వినియోగించుకోలేదు. షాదిఖానాకు వాడిన రేకులు, ఇనుప సామాగ్రి పూర్తిగా పాడైపోయాయి. ఈ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో దాని వైపు ఎవరు చూడలేదు. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా ఉంది. పిచ్చిమొక్కలు పెరిగి శిథిలావస్థలో ఉన్న షాదిఖానా కూల్చి వేశారు. ముస్లింలు శుభ కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌ను ఆశ్రయిస్తున్నారు. అద్దెలు అధికంగా ఉండటంతో భరించలేకపోతున్నారు. చేసేది లేక కొందరు రహదారులపై ఖాళీ స్థలాలపై ఫంక్షన్లు నిర్వహించుకుంటున్నారు. నందిగామలో షాదిఖానా నిర్మించుకోవడానికి నిధులు మంజూరు చేస్తామని రెండేళ్ల కిందట మంత్రి అంజద్ పాషా హామీ ఇచ్చారు. నందిగామ వచ్చినప్పుడు మంత్రి ఇచ్చిన హామీ నేటికీ అమలు కాలేదు. నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్‌రావు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ షాదీఖానా పరిశీలించి నిధులు మంజూరు చేసి వెంటనే పనులు ప్రారంభిస్తామని చెప్పారు. నూతన నిర్మాణం ప్రారంభించేందుకు షాది ఖానా భవనాన్ని తొలగించి ఏడాది దాటినా నిధులు మంజూరు కాలేదు. అధికారులు స్థలాన్ని పరిశీలించారు. మొదట కోటి 30 లక్షలు అంచనాలు తయారు చేశారు. తర్వాత రెండు కోట్ల 80 లక్షలకు అంచనాలు పెంచారు. నిర్మించేందుకు ప్రతిపాదన సిద్ధం చేశారు. కాలం గడుస్తున్నా అంచనాలు కార్యరూపం దాల్చలేదని, ఇప్పటికైనా

షాదిఖానా నిర్మించాలని నందిగామ ముస్లిం, మైనార్టీ సోదరులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

షాదీ ఖానా భవనం తక్షణమే నిర్మించాలి

: హస్సేన్ సిపిఎం నాయకులు

నందిగామలో ముస్లింలకు షాదీఖానా లేక వివాహాలు చేసుకోవటానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేటు ఫంక్షన్ హాలుకు అద్దెలు భరించలేక పేద వారు అవస్థలు పడుతున్నారు.

వంతెన నిర్మించాలని నిరసన

ఆందోళన చేస్తున్న నాయకులు

పెనమలూరు : యలమలకుదురు లాకులు సెంటర్ వద్ద ఆగిపోయిన వంతెన పనులు వెంటనే ప్రారంభించాలని కోరుతూ ఆదివారం సిపిఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈసందర్భంగా తాడిగడప మున్సిపాలిటీ సిపిఎం పార్టీ నాయకులు ఎస్కె కాసిం. మాట్లాడుతూ వంతెన నిర్మాణం విషయమై అనేక సార్లు స్థానిక ఎమ్మెల్యే పార్థసారథి దష్టికి తీసుకెళ్లిన ఆయన తేదీలు చెప్తున్నారు తప్పా వంతెనపని పూర్తి అవ్వట్లేదన్నారు. గత శివరాత్రికి ముందలే వంతెన నిర్మాణం పూర్తి చేస్తానని అప్పుడు సిపిఎం పార్టీ నిరాహార దీక్ష కూర్చుంటే యనమలకుదురు వైసిపి నాయకులు, స్థానిక ఎమ్మెల్యే వాగ్దానం చేశారని, కానీ మళ్ళీ శివరాత్రి వస్తున్న ఈ వంతెన పనులు పట్టించుకోకపోవడం దుర్మార్గం అన్నారు. ఈ నెలాఖరుకల్లా వెంతన నిర్మాణ పనులు ప్రారంభించక పోతే నవంబర్ నెలలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరాహార దీక్ష కార్యక్రమం చేపడతామని అన్నారు తాడిగడప మున్సిపాలిటీ సిపిఎం పార్టీ కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, యలమలకుదురు సిపిఎం పార్టీ కార్యదర్శి ఎస్ కే ఇబ్రహీం, యనమల కుదురు పార్టీ కార్యదర్శి ఎస్కే బాబు, యనమలకుదురు సిపిఎం పార్టీ కార్యదర్శి మాధవ, సిపిఎం పార్టీ నాయకులు. పిల్లి వసంతరావు, ఎస్.కె సిద్దయ్య, గుంజి నరసయ్య, వాటపల్లి శ్రీరాములు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో జ్ఞానం

ప్రజాశక్తి-గన్నవరం : జ్ఞాన సముపార్జనకు ఎన్నో మార్గాలు ఉన్నాయని, అన్నింటిలో పుస్తక పఠనం ఉత్తమమైన మార్గమని దానిపై గ్రామంలోని విద్యార్థులను ప్రోత్సహించే విధంగా గ్రామ పెద్దలు శ్రద్ధ తీసుకోవాని జెడ్పీటీసీ సభ్యురాలు రాణి అన్నారు. ఆదివారం గన్నవరం మండలం పురుషోత్తపట్నం గ్రామం గ్రంథాలయంలో లైబ్రేరియన్ కొలకలూరి కపానందం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పాల్గొన్న ఆమె విద్యార్థుల కొరకు స్టోరీ బుక్స్ కొని ఇచ్చారు. లైబ్రరీ కమిటీ కార్యదర్శి గుమ్మడి వెంకట్రామయ్య అధ్యక్షతవహించిన ఈకార్యక్రమంలో కొమ్మినేని పార్థ సారథి, కొమ్మురు సుబ్బారావు, కొడాలి సీతారామయ్య పాల్గొన్నారు.

కొండాలమ్మను దర్శించుకున్న యాత్రికులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనానికి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. సుమారు 25 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని పాల పొంగళ్ళు సమర్పించి వారి మొక్కుబడులను తీర్చుకున్నారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా ధర్మకర్తల మండలి చైర్మన్ శేషం వీర వెంకట కృష్ణమూర్తి ఏర్పాట్లు పరిశీలించారు.

మట్టిఖర్చులు అందజేత

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండలం తాళ్లపాలెం పంచాయతీ జొన్నలవారిమోడీ గ్రామ కాపు రస్తులు చేన్నంశెట్టి రఘుపతి వారం క్రితం మృతిచెందారు. ఆయన కానూరు సంఘంలో లోన్ తీసుకుని వ్యాపార లావాదేవీలు ఉండడం వలన సంఘం నుండి కేడీసీసీ బ్యాంక్ సౌజన్యంతో పదివేల రూపాయలు మట్టి ఖర్చుల నిమిత్తం ఆయన భార్య అన్నపూర్ణమ్మకు అందించారు. అలాగే కానూరు గ్రామ కాపురస్తులు గణపబత్తుల వీర కోటేశ్వరరావు మరణించగా భార్య నాగమణికి పదివేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కానూరు సంఘ అధ్యక్షులు,జిల్లా వైఎస్ఆర్సిపి రైతు విభాగ అధ్యక్షులు శ్రీకాకుళం నాగేశ్వరరావు (బాబు) సంఘ కార్యదర్శి అడపా శ్రీనివాసరావు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నగదు అందిస్తున్న దృశ్యం

పుణ్యక్షేత్రాల సందర్శనకు బస్సు సర్వీసు ఏర్పాటు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ డిపో నుండి ఆంధ్రప్రదేశ్ లోని తొమ్మిది ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలను దర్శించుకునేందుకు భక్తుల కోరిక మేరకు ఈ నెల 12వ తేదీన సూపర్ లగ్జరీ బస్సు సర్వీసును ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ కే హనుమంతరావు తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ బస్సు సర్వీసు ప్రముఖ పుణ్యక్షేత్రాలు అయిన బ్రహ్మంగారిమఠం, మహానంది, అహోబిలం, యాగంటి అలంపూర్, మంత్రాలయం, శ్రీశైలం, త్రిపురాంతకం, కోటప్పకొండ, త్రీ కోటేశ్వర స్వామి ఆలయం మొదలైన క్షేత్రాలను దర్శించనట్లుగా నాలుగు రోజులపాటు బస్ సర్వీసును నడుపుతున్నట్లు తెలిపారు. 12వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు డిపో నుండి బస్సు బయలు దేరుతుందని, ఒక్కొక్కరికి చార్జి కింద రూ 3 వేల రూపాయలు వసూలు చేయనున్నట్లు చెప్పారు. ముందస్తు రిజర్వేషన్ చేసుకొనుటకు ఆన్లైన్ నందు ఏటీపీ ఏజెంట్లు రిజర్వేషన్ కౌంటర్ వద్ద సదుపాయం కలదని చెప్పారు. ఈ సర్వీసు అవనిగడ్డ నుండి బయలు దేరి రేపల్లె బాపట్ల మీదిగా ఒంగోలు బెస్తవారిపేట మీదిగా బ్రహ్మంగారిమఠం వెళుతుందని చెప్పారు. వివరాలకు 767485 94 27, 7382925700 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

గన్నవరం డ్రైవింగ్ ట్రాక్‌లో ఆధునిక హంగులు

- డ్రైవింగ్ లైసెన్సుల మంజూరులో అక్రమాలకు చెక్

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం విమానాశ్రయం ఎదురుగా ఉన్న వాహన యోగ్యత వినియోగ కేంద్రం లో డ్రైవింగ్ లైసెన్స్ మంజూరు కోసం లక్షలాది రూపాయలతో ట్రాక్ ను ఆధునీకరించారు. అధునీకరించిన ఆటోమేటెడ్ టెస్ట్ డ్రైవింగ్ సెన్సార్ అమర్చిన పోల్స్ వల్ల డ్రైవింగ్ లైసెన్సుల మంజూరులో అక్రమాలకు చెక్ పడతోంది. డ్రైవింగ్ టెస్టు పారదర్శకంగా నిర్వహించేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. దీనికోసం మానవ ప్రమేయం లేకుండానే డ్రైవింగ్ సామర్థ్య పరీక్షలు నిర్వహించేందుకు ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాకు అందుబాటులోకి తీసుకొచ్చారు . ఈ పద్ధతి ద్వారా నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా వాహన చోదక యోగ్యత అర్హతను ధవీకరిస్తుంది. ఈ తరహా ట్రాక్ కొత్తగా విమానాశ్రయం ఎదురుగా ఉన్న రవాణా శాఖ వాహన పటుత్వ పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేశారు. విజయవాడ రవాణా శాఖ కార్యాలయానికి అనుబంధంగా ఉన్న ఈ కేంద్రంలో మోటర్ వెహికల్ , లైట్ మోటర్ వెహికల్ డ్రైవింగ్ టెస్ట్ కోసం ప్రతిరోజు వందలాది మంది వస్తుంటారు. అయితే మాన్యువల్ పద్ధతిలో డ్రైవింగ్ లైసెన్సు జారీలో జరిగే అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం నూతన విధానానికి శ్రీకారం చుట్టింది . మూడు నెలల పాటు చేపట్టిన ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ అధునీకరణ పనులు పూర్తి చేశారు. ట్రాక్ నిర్మాణం ఈ విధంగా జరిగిందంటే.. ఇక్కడ మోటార్ వెహికల్, లైట్ మోటార్ వెహికలకు సంబంధించి నాలుగు ట్రాక్లు ఉన్నాయి . ఇందులో 8 ట్రాక్ , పార్కింగ్ , హెచ్ ట్రాక్ , గ్రేడియంట్ ట్రాక్ లు ఉన్నాయి . వీటిని ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ విధానంలో రీమోడలింగ్ చేశారు . దీనికోసం ట్రాక్ చుట్టూ 12 సీసీ కెమెరాలను బిగించారు . ప్రతి ట్రాక్ ను బొలెట్స్ (సెన్సర్లు అమర్చిన పోల్స్) ఏర్పాటు చేశారు . వీటితో పాటు ఆర్ఎఫ్ రీడర్స్ 7 , డిసెప్లే బోర్డులు ఏడు , సిగ్నల్ స్తంభాలు తొమ్మిది , కంప్యూటర్ పరికరాలు ఏడు , ఒక కియోస్క్ ఉన్నాయి. వీటిని మొత్తం కంట్రోల్ రూమ్లోని సర్వర్కు అనుసంధానం చేశారు . ఇక్కడ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్, నెట్వర్కింగ్ ఇంజనీర్ పర్యవేక్షిస్తుంటారు . డ్రైవింగ్ ట్రయల్కు వెళ్లిన వ్యక్తిని ఈ కంట్రోల్ రూమ్ నుంచే చూస్తుంటారు . ఆటోమెటిక్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ ట్రయలకు వెళ్లే ముందుగా కియోస్క్ ద్వారా ఎల్ఆర్ నంబరు నమోదు చేసి టోకెన్ తీసుకోవాల్సి ఉంటుంది . అనంతరం కంట్రోల్ రూమ్ బయోమెట్రిక్ వేసి ట్రయల్కు వెళ్లేందుకుగాను ట్యాగ్ తీసుకోవాల్సి ఉంటుంది . ట్రాక్ లోకి వెళ్లే ముందు ఆర్ఎఫ్ రీడరు ట్యాగ్ను మ్యాచింగ్ చేసి గ్రీన్ సిగ్నల్ వచ్చాక మాత్రమే ముందుకు వెళ్లాలి . సూచిక బోర్డులో ఉన్న విధంగా 8 , ఇతర ట్రాక్లను పూర్తిచేయాల్సి ఉంటుంది . తప్పనిసారిగా ప్రతిసిగ్నల్ వద్ద ట్యాగ్ను మ్యాపింగ్ చేసుకుంటూ వెళ్లాల్సి ఉంటుంది . ఇలా ట్రయిల్ పూర్తిచేసుకుని వైట్ మార్క్ వద్దకు చేరుకున్న తర్వాత స్టాప్ సిగ్నల్ ఇవ్వాలి . ఆటోమేటిక్ ట్రయల్లో ఎలాంటి తప్పిదం జరిగిన సెన్సార్ రూపంలో కంట్రోల్ రూమ్కు సమాచారం వెళ్తుంది . ఈ విధానం వల్ల ఖచ్చితమైన డ్రైవింగ్ టెస్ట్ ఫలితాలు రావడంతో పాటు లైసెన్స్ మంజూరులో అక్రమాలు , దళారి వ్యవస్థ లేకుండా చేయవచ్చు. ఖచ్చితమైన డ్రైవింగ్ టెస్ట్ ఫలితాలు రావడంతో పాటు లైసెన్స్ మంజూరులో అక్రమాలకు పడుతుంది.

ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్

అంతా పారదర్శకంగానే. :ఆర్ ప్రవీణ్, ఎంవిఐ

ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్లో అంతా పారదర్శకంగా జరుగుతుంది. డ్రైవింగ్ సామర్థ్య పరీక్షలు ఆటోమేటెడ్‌గా నిర్వహిస్తాం . సెన్సార్ సాయంతో డ్రైవింగ్ పరీక్షలు జరుగుతాయి. డ్రైవింగ్ లైసెన్స్ కోసం వచ్చే వారు ఆటోమేటెడ్ విధానంపై అవగాహన కలిగి ఉండాలి. రవాణా శాఖ కల్పించిన ఈ సదుపాయాలను ఉపయోగించుకోవాలి.

మాట్లాడుతున్న ఎం.హరిబాబు

కోటేశ్వరరావు సంస్మరణ సభ

ప్రజాశక్తి- తోట్లవల్లూరు : మండలంలోని తోట్లవల్లూరు శివారు కళాసుమాలపల్లి గ్రామంలో ఆదివారం సీనియర్ నాయకులు ఒంపుగాని కోటేశ్వరరావు సంస్మరణ సభ జరిగింది. బోరుగడ్డ అనంత కోటి పార్టీ స్తూపంపై జెండా ఎగరవేశారు. అనంతరం కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం హరిబాబు.. వంపుగాని కోటేశ్వరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల కార్యదర్శి సేలం ప్రకాష్ రావు, ప్రజానాట్య మండలి కష్ణా జిల్లా అధ్యక్షులు కంభం కొండల బాబు సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కోసూరు శివ నాగేంద్రం, పి రాజేష్ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నెమ్మది గోపాల్,సిఐటియు నాయకులు గంగాధర్, ఇస్మాయిల్,గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు

13 వరకు జాతీయ తపాల వారోత్సవాలు

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : సోమవారం నుండి 13 వరకు తపాలా శాఖ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు మచిలీపట్నం పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ కె ఆదినారాయణ తెలిపారు. సోమవారం భారత తపాల శాఖ యొక్క అధునాతన సేవలు అయిన డాక్, నిర్యత్ కేంద్ర, సి ఎస్ సీ, ఆధార్ గురించీ ప్రజలలో అవగాహన కల్పిస్తామన్నారు. మంగళవారం విత్తియ సశక్తికరణ దివస్ ఈరోజు తపాల శాఖ వారు “జనం లోకి మనం” అను ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నామన్నారు. .ఈ సందర్భంగా తపాల సేవ లైన వివిధ రకాల చిన్న మొత్తాల పొదుపు పథకాలు, తపాల జీవిత భీమా, ఐ పి పి బి వారి పథకాలు ప్రచారం నిర్వహించనున్నారన్నారు. బుధవారం పిల్లలందరికీ డిజిటల్ ఇండియా ఫర్ న్యూ ఇండియా వ్యాసరచనలు,బాలబాలికలకు సెమినార్ ద్వారా అవగాహన కల్పించనున్నారని, గురువారం మెయిల్స్, పార్సిల్స్ తపాల శాఖ యొక్క నూతన ఆవిష్కరణల అవగాహన కల్పించనున్నారన్నారు. శుక్రవారం అంత్యోదయ దివస్ భారత తపాల శాఖ అధునాతన సేవలు అయిన జన సురక్ష /మహిళా సమ్మాన్/సుకన్య గురించి, ఆధార్ ప్రత్యేక శిబిరాలు, ఆర్థిక అక్షరాస్యత శిబిరాలు, మారుమూల ప్రాంతాలలో నిర్వహించి ప్రజలకు సేవలపై అవగాహన సదస్సులు నిర్వహించనున్నారు. భారత తపాలా శాఖ వారోత్సవాల సందర్భంగా ప్రత్యేక ఆధార్ సేవలు కౌంటర్లను గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

నేడు విజయవాడలో ట్రాఫిక్ మళ్లింపు

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ ఇందిరా గాంధి మున్సిపల్ స్టేడియంలో సోమవారం జరుగుతున్న వై.యస్.ఆర్.సి. పార్టీ ప్రతినిధుల సభ సందర్భంగా విజయవాడ నగరంలో ట్రాఫిక్ మళ్ళింపులు, కార్యక్రమానికి వివిధ జిల్లాల నుండి వచ్చే వాహనాల మార్గం,పార్కింగ్ ప్రదేశాలను కల్పించినట్లు, ఈ సూచనలను వాహనదారులు గమనించి ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా పోలీసులకు సహకరించాలని నగర పోలీసు కమిషనర్ కాంతిరాణాటాటా తెలిపారు. ట్రాఫిక్ మళ్లింపుకు తీసుకున్న చర్యల ప్రకారం విజయవాడ శిఖామణి సెంటర్ నుండి చుట్టుగుంట సెంటరు, వాటర్ ట్యాంక్ రోడ్డు లోనికి బందరు రోడ్డు వైపుకు ఏవిధమైన వాహనములు అనుమతించబడవన్నారు. సిటి ఆర్మడ్ రిజేర్వ్ గ్రౌండ్ పార్కింగ్ ప్రదేశంలో వివిఐపిలయిన మంత్రివర్యులు, యం.పి.లు, యం.యల్.ఏలు, యం.యల్.సి.లు, జె.సి.యస్. రాష్ర కో-ఆర్డినేటర్స్‌కు మాత్రమే పార్కింగ్ చేయాలన్నారు. బిషప్ అజరయ్య స్కూల్ మైదానంలో విఐపిలయిన పార్టీ రాష్ర అధ్యక్షులు, అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు, జిల్లా పరిషత్ చైర్మన్లు, మేయర్లు, ఏ.పి.రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు, కుల కార్పోరేషన్ చైర్మన్లు, జిల్లా కార్పోరేషన్ చైర్మన్లు వాహనాలు పార్కింగ్ చేసుకోవాలన్నారు. స్వగహ ఫుడ్స్ వెనుక ఖాస్థలం, రైల్వే క్లబ్ గ్రౌండ్ , సి.యస్.ఐ చర్చి గ్రౌండ్స్‌లో ఉత్తరాంధ్ర జిల్లాల ప్రతినిధుల వాహనాలతో పాటు గుంటూరు, బాటప్ల, ప్రకాశం, పల్నాడు జిల్లాల ప్రతినిధుల వాహనాలు పార్కింగ్ చేయాలన్నారు. అలాగే సిద్దార్థ పబ్లిక్ స్కూల్ గ్రౌండ్, సిద్దార్ధ హొటల్ మేనేజిమెంట్ గ్రౌండ్,రాయలసీమ జిల్లాల ప్రతినిధుల వాహనాలు పార్కింగ్ చేయాలన్నారు. .అలాగే ఆర్‌టిసి సర్వీసుల రూట్లను కూడా ఆయా రూట్లకు మళ్లించినట్లు, అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ప్రయాణించాలని పోలీసులు, ఆర్టీసి అధికారులు వివరించారు.

మొదటిపేజీ తరువాయి

దసరాకు ఇబ్బందుల్లేకుండా పారిశుధ్య పేనులు

పారిశుధ్య పనులు చేయాల్సి ఉంటుంది.

ప్రశ్న: టెండర్ దాఖలు చేయడానికి ఆఖరు తేదీ ఎప్పుడు?

పారిశుధ్య నిర్వహణకు కావాల్సిన కార్మికులను ఏర్పాటు చేయడానికి, పని టెండర్‌ను చేజిక్కించుకోవడానికి టెండర్ దాఖలు చేసేందుకు ఈ నెల 9వ తేదీ సోమవారం ఆఖరు. ఈ టెండర్ ప్రక్రియను ఇంజినీరింగ్ విభాగం చూస్తుంది. విఎంసి నిబంధనలకు లోబడి ఔత్సాహిక కాంట్రాక్టర్లు నిర్దేశించిన గడువులోగా టెండర్స్‌ను దాఖలు చేసుకోవాలి.

ప్రశ్న: కార్మికుల మస్టర్‌పై ఏ విధానాన్ని అనుసరిస్తారు?

గతంలో మాదిరి ఈ సారి కూడా ఎఫ్‌ఆర్ఎస్ మస్టర్ విధానం ద్వారా సదరు కాంట్రాక్టర్ ఒక కార్మికుడితో రోజులో ఒక షిఫ్ట్ మాత్రమే పని చేయించాల్సి ఉంటుంది. ఒకే రోజులో రెండు, మూడు షిఫ్ట్‌ల్లో కార్మికులు పని చేయడానికి వీలుండదు.

ప్రశ్న: కార్మికులకు కూలి ఎంత?

ఒక్కో కార్మికుడికి ఒక షిఫ్ట్ (ఎనిమిది గంటలు)కు రూ.500 చొప్పున కూలి నిర్ణయించడం జరిగింది. ఈ నెల 14 నుంచి 25వ తేదీ వరకు 12 రోజుల పాటు కార్మికులు పని చేయాలి.

ప్రశ్న: ఎంత బడ్జెట్ కేటాయించారు, దానిని ఎవరు భరిస్తారు?

దసరా నవరాత్రుల సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు మొత్తం రూ.36 లక్షల మేర బడ్జెట్ కేటాయించారు. ఈ ఖర్చు మొత్తాన్ని దుర్గగుడి యాజమాన్యం భరిస్తుంది.

ప్రశ్న: పనుల పర్యవేక్షణకు ఎంత మందిని కేటాయించారు?

ఉత్సవాల సందర్భంగా పారిశుధ్య పనుల పర్యవేక్షణకు ఒక్కో షిఫ్ట్‌కు 25 మంది శానిటరీ ఇనిస్పెక్టర్లు, మరో ఆరుగురు శానిటరీ సూపర్‌వైజర్లను ఏర్పాటు చేశాం. ప్రతి యాత్రికుడు, నగర ప్రజలు పారిశుధ్య మెరుగుదలకు సహకరించాలి. నగర వ్యాప్తంగా కూడా పారిశుధ్యంలో ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు రాకుండా ఉండటానికి వీలుగా కార్మికులను ఏర్పాటు చేయడం జరిగింది. శానిటేషన్ మెరుగుదలకు యాత్రికులు, అన్ని శాఖల అధికారులు, ప్రజలు సహకరించి దసరా నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలి.

ప్రకృతి వ్యవసాయానికి ఆదరణ

వ్యవసాయం పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇక 2019-20 నాటికి దీని ఇంకా పెరిగింది. ఎక్కువ మంది రైతులు ముందుకొచ్చారు. ఎన్టీఆర్ జిల్లా పరిధిలో దాదాపు 56 గ్రామ పంచాయతీల్లో ఈ విధానాన్ని అనుసరిస్తున్నారు. 5245 మంది రైతులు 1663.83 హెక్టార్లలో ప్రకృతి వ్యవసాయం సాగు చేసే దశకు చేరుకున్నారు.

70 శాతం రీచ్

గతేడాది ఏడాదిలో కూడా ప్రకృతి వ్యవసాయ సాగు విస్తీర్ణం బాగా పెరిగింది. విస్తీర్ణం పెరగడంతో పాటుగా సాగు చేసే రైతుల సంఖ్య కూడా పెరిగింది. ఎన్టీఆర్ జిల్లా పరిధిలో 11,895 మంది రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపే విధంగా టార్గెట్‌గా నిర్ణయించారు. వీరిలో దాదాపు 10,082 మంది రైతులు కన్వర్ట్ అయ్యారు. దీంతో పాటు ఎక్కువ మొత్తంలోనే భూమిని ప్రకృతి వ్యవసాయం సాగులోకి తీసుకొచ్చారు. సుమారు 6317 హెక్టార్లను ప్రకృతి వ్యవసాయంలోకి తీసుకొని రావాలని లక్ష్యంగా పెట్టుకోగా 4565.58 హెక్టార్లలో సాగు విస్తృతికి చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా పిఎండిఎస్ కింద 7943 మంది రైతులను, 3215 హెక్టార్లను టార్గెట్‌గా పెట్టుకోగా 5988 మంది రైతులను, 2424.69 హెక్టార్లలో సాగుకు దారులు వేశారు. అలాగే ఎస్ టు ఎస్ కింద 6335 మంది రైతులకు 2545 మందిని, 3215 హెక్టార్లకు 1052.22 హెక్టార్లను నాచురల్ ఫామింగ్‌లోకి తీసుకొని వచ్చారు.

లక్ష్యం దిశగా అడుగులు

ఈ ఏడాదిలో పెద్ద స్థాయిలోనే రైతులను, సాగు విస్తీర్ణాన్ని పెంచాలని లక్ష్యం దిశగా అడుగులు వేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. పిఎండిఎస్ కింద 14279 మంది రైతులను, 6895.40 హెక్టార్లను సాగులోకి తీసుకొని రావాలని టార్గెట్‌గా నిర్ణయించారు. అంతేకాకుండా నాచురల్ ఫార్మర్స్(సి1) కింద 17259 మంది రైతులను, 7527.40 హెక్టార్లను, ఎస్ టు ఎస్ ఫార్మర్స్ కింద 8973 మంది రైతులను, 4381.752 హెక్టార్లను ప్రకృతి వ్యవసాయం వైపు నడిపించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనిలో 90 శాతానికిపైగా రీచ్ అయ్యే విధంగా కార్యక్రమాలు చేపట్టినట్లు అధికారులు చెబుతున్నారు.

ధరల అదుపులో ప్రభుత్వాలు విఫలం

62, 63 డివిజన్లలో సాగుతున్న ప్రజా పోరుబాట

సొమ్మును లక్షల కోట్లు దోచేశారని అన్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రూ.200 తగ్గించినట్లు చూపించడం ప్రజలను మోసం చేయడమేనన్నారు. ప్రజలపై ఏమాత్రం ప్రేమ, చిత్తశుద్ధి ఉంటే రూ.400కు తగ్గించాలని డిమాండ్ చేశారు. చౌకడిపోల ద్వారా సరఫరా చేయాల్సిన 11 రకాల సరుకులను నిలుపుదల చేసి, బియ్యం ఒక్కదానికే పరిమితం చేశారన్నారు. అన్ని రకాల ధరలు పెంచేసి సామాన్యులపై భారాలు మోపి, కార్పొరేట్ల ఖజానా నింపుతున్నారని విమర్శించారు. భారాలకు వ్యతిరేకంగా సిపిఎం నిర్వహించే ఆందోళనల్లో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో పేదల ఇళ్ల కోసమని స్థల సేకరణలో అధికార పక్షం నాయకులు కోట్ల రూపాయలు తినేశారని, నిజంగా పేదల ఇళ్ల విషయంలో చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం శ్వేతపత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇళ్ల నిర్మాణాలకు యూనిట్‌కు రూ. ఐదు లక్షలు మంజూరు చేయాలని కోరారు. చెత్త పన్ను రద్దు చేయాలని, పన్నుల భారాలు తగ్గించాలని కోరారు. ఇళ్లు కట్టిస్తామని రూ.35 వేలు పొదుపు సంఘాల నుండి వసూలు చేశారని, ఇళ్లు కట్టలేదని, ఆ డబ్బంతా ఏమైందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విజయవాడ నగరంలో ఆరు వేల ఇళ్లు కట్టి ఖాళీగా ఉన్నాయని, వాటిని పంపిణీ చేయడానికి ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు చేతులు రావడం లేదని విమర్శించారు. జక్కంపూడిలో ఇల్లు ఇవ్వాలంటే రూ.మూడు లక్షలు కట్టాలని లిటిగేషన్ పెట్టారన్నారు. ఆ డబ్బే ఉంటే, ఈ ప్రభుత్వం చుట్టూ తిరగాల్సిన పనేముందన్నారు. ఇళ్ల కోసం ప్రభుత్వాన్ని, అధికార పక్ష నేతలను, ప్రజా ప్రతినిధులను నిలదీయాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె.శ్రీదేవి మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే అందరికీ ఇళ్లు ఇస్తామన్న వాగ్దానాన్ని సిఎం నెరవేర్చాలన్నారు. నగరంలోనే డిస్నీలాండ్ వంటి స్థలాలు ఖాళీగా ఉన్నా పేదల ఇళ్లకు ఇవ్వడానికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఆలోచించటం లేదన్నారు. పన్నుల భారాలు, గ్యాస్, కరెంటు, నిత్యావసర ధరల పెంపుతో ప్రజలు సతమతమవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తుందని విమర్శించారు. వీటన్నింటిపై రాబోయే కాలంలో ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు ఎ.వెంకటేశ్వరరావు, సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు, కార్యదర్శివర్గ సభ్యులు కె దుర్గారావు, టి ప్రవీణ్, నగర కమిటీ సభ్యులు కాజా సరోజ, సిహెచ్ శ్రీనివాస్, వై.సుబ్బారావు, పి.కృష్ణమూర్తి, స్థానిక నాయకులు ఎం.బాబురావు, ఎన్ నాగేశ్వరరావు, గురుమూర్తి, బి.రాంబాబు, ఎన్.నాగేశ్వరరావు, బ్రహ్మం, బి.అమ్ములు, జి ఝాన్సీరాణి, పి పిచ్చమ్మ, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు ఎల్ వెంకటరమణ, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం హనుమంతు తదితరులు పాల్గొన్నారు

అవినీతికి 'ప్లానింగ్' !

కొందరు నాయకులు కబ్జా చేసి ఈ చెరువు స్థలాన్ని అమ్మేశారు. బందరులో ఇప్పటి వరకు 20 పార్కు స్థలాలు ఆక్రమణలకు గురయ్యాయి.

మచిలీపట్నం-విజయవాడ ప్రధాన రహదారి, ఐదు రోడ్ల సెంటర్‌కు వెళ్ళే కూడలిలో నిబంధనలు పాటించకుండానే బహుళ అంతస్థుల వాణిజ్య భవనం నిర్మాణం సాగుతోంది. నిబంధనల ప్రకారం సెట్ బ్యాక్ (నాలుగు వైపులా వదలాల్సిన స్థలం) వదలకుండానే భవన నిర్మాణ జరుగుతోంది. ప్లానింగ్‌లో చూపిన దానికి విరుద్ధంగా ఈ నిర్మాణం సాగుతోందనే ఆరోపణలు ఉన్నాయి. కార్పొరేషన్ కార్యాలయానికి కూతవేటు దూరంలో నిర్మాణం జరుగుతున్నా అధికారులు పర్యవేక్షణ కరువవ్వడంతోనే ప్లానింగ్‌కు విరుద్ధంగా అదనపు అంతస్తులు నిర్మిస్తున్నారనే ఆరోపణలున్నాయి. బైపాస్ రోడ్డు వార్డు సచివాలయం సమీపంలోనూ ఇదే తరహాలో నిబంధనలు పాటించకుండా షాపులు నిర్మాణం జరిగింది. ఇలాగే నగరంలో విచ్చలవిడిగా పార్కింగ్ స్థలాలు లేకుండానే వాణిజ్య భవనాలు నిర్మిస్తున్నారు. వాణిజ్య భవనాలు ప్రారంభం అయ్యాక వాహనాలు షాపుల ముందు పార్కింగ్ చేస్తే ఆ దారి వెంట వెళ్లే హనదారులకు అవస్థలు ఎదుర్కోక తప్పని పరిస్థితి. కొన్ని అపార్టుమెంట్ల నిర్మాణంలోనూ నిబంధనలు అతిక్రమణలు కొనసాగుతున్నాయి.

కమిషనర్ దృష్టి సారించేనా..?

ఈ స్థలాల అక్రమణలు, భవన నిర్మాణ అతిక్రమణల్లో ప్లానింగ్ అధికారులకు, సిబ్బందికి భారీగా ముడుపులు ముడుతున్నాయనే ఆరోపణలున్నాయి. సెట్‌బ్యాక్‌ల మినహాయింపులు, అదనపు అంతస్తు నిర్మాణానికి కనీసంగా లక్షల్లో వసూలు చేసుకుని సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ తీరుగానే ఆక్రమణలు కొనసాగితే నగరపాలక సంస్థ విలువైన స్థలాలు కబ్జాలు, భవన నిర్మాణాల్లో అతిక్రమణలు పెరిగిపోయే ప్రమాదం పొంచి ఉంది. ఈ నేపథ్యంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఈ అక్రమణలు, అతిక్రమణల నియంత్రణకు చర్యలు చేపట్టాల్సి ఉంది.

సిఎం పర్యటనా ఏర్పాట్లు పరిశీలన

- నేడు ఐజిఎంసి స్టేడియంలో వైసిపి ప్రతినిధుల సభ
- విజయవాడలో ట్రాఫిక్ మళ్లింపు

ప్రజాశక్తి-విజయవాడ: స్థానిక ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో సోమవారం జరిగే వైసిపి ప్రతినిధుల సభకు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యఅతిధిగా వస్తున్న సందర్భంగా స్టేడియం, పరిసర ప్రాంతాలలో చేస్తున్న కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లపై నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా ఎమ్మెల్సీ, సిఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తలశిల రఘురాంతో కలసి ఆదివారం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి, పరిశీలించారు. సభకు విచ్చేయు ప్రముఖులు, ప్రజలకు లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పరంగా ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని తగిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు, సిబ్బందికి సి.పి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ వైసిపి ప్రతినిధుల సభ సందర్భంగా స్టేడియంలో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశామన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, భద్రతా పరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని తగిన భద్రత చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులుకు తగిన సూచనలు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి విశాల్ గున్ని , అడ్మిన్ డిసిపి మోకా సత్తిబాబు, డిసిపిలు ఉదయరాణి, బి.రామకష్ణ, ఏడిసిపిలు పి.వెంకటరత్నం, జి.వి.రమణ మూర్తి, డి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ పార్వతీపురం 2వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టులో
A.S.17/2022

Between:
గంధవరపు విమల వగైరాలు .....అప్పీలెంట్లు
And:
వెంపటాపు సూరమ్మ వగైరాలు......రెస్పాండెంట్లు
To:
R.5 : పాలూరి సీతారత్నం, W/o వెంకటరావు, డోర్ నెం.3-126, ఉంగుటూరు గ్రామం మరియు మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.

పై నెంబరు అప్పీలులో మీకు నోటిసులు అందే నిమిత్తము శ్రీ కోర్టువారు **తేది.29.11.2023**కి వాయిదా వేసియున్నారు. కావున సదరు వాయిదా తేది **ఉదయం 10.30 గం॥ల**కు పై కోర్టులో హాజరై మీ యొక్క ఆక్షేపణలు స్వయంగాగాని, న్యాయవాది ద్వారాగాని వ్రాతపూర్వకంగా తెలియచేసుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మాణము చేయబడునని ఇందు మూలంగా తెలియచేయడమైనది.

//కోర్టువారి ఆర్డర్ ప్రకారం //
అప్పీలెంట్లు తరపు న్యాయవాది
కండాపు ప్రసాదరావు,
అడ్వకేట్, బొబ్బిలి,
తే: 9-10.2023 ది Ph.No:9440127607

నోటీసు
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర సివిల్ జడ్జి పిఠాపురం వారి కోర్టునందు
ఓ.ఎస్.నెం. 41/2016

బిట్వీన్:
జాగు వరప్రసాద్ ...వాది
మరియు
చింతోజు దుర్గ మరియు ఇతరులు ...**ప్రతివాదులు**

డి-3: శ్రీమతి పట్నాల వీరకుమారి, భర్త: ఆంజనేయులు, 70 సం॥లు, కరణంగారి వీధి, డో.నెం. 57-1-14, పటమట, వెంకటేశ్వరపురం, విజయవాడ-10.
డి-5: పెదగాడి శ్రీనివాసరావు, తండ్రి: లేటు రామారావు, 52 సం॥లు, కార్పెంటర్, 9వ సందు, లక్ష్మీ నగర్ వెనుక హోసన్న మందిరం, Opp. NGIS స్కూల్, గోరింట్ల గ్రామం గుంటూరు జిల్లా.
డి-6: పెదగాడి లక్ష్మీ, భర్త: లేటు బ్రహ్మాజీ, 55 సం॥లు, డో.నెం. 1-32, పవనపుత్ర ఎన్‌క్లేవ్ (FFI), ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి రోడ్, తాడిగడప, విజయవాడ-37.
డి-7: పెదగాడి రాజబాబు, తండ్రి: లేటు బ్రహ్మాజీ, 34 సం॥లు, డో.నెం. 1-32, పవనపుత్ర ఎన్‌క్లేవ్ (FFI), ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి రోడ్, తాడిగడప, విజయవాడ-37.
డి-8: పెదగాడి దుర్గ, తండ్రి: లేటు బ్రహ్మాజీ, 35 సం॥లు, డో.నెం. 1-32, పవనపుత్ర ఎన్‌క్లేవ్ (FFI), ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి రోడ్, తాడిగడప, విజయవాడ-37.

పై నెంబరు దావాలో పై అయిదుగురుకు శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక తిరిగి పంపుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు ఉత్తర్వుల మేరకు పై అయిదుగురుకు తెలియజేయునది ఏమనగా **ది.20-10-2023వ తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ముందు హాజరు అయ్యి మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో తెలియచేసుకొనవలెను.** లేని ఎడల శ్రీ పై కోర్టు వారు మీ పరోక్షమున కేసు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
బి.ఎ.కె. ఈశ్వరబాబు
వారి తరుపు న్యాయవాది,
05-10-2023. పిఠాపురం.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, VIJAYAWADA
S.O.P.No. 35 OF 2023

BETWEEN:
1. VELAMPALLI RAGHU NARASIMHA RAO
2. VELAMPALLI RAJA RAMESH ...PETITIONERS

AND

CHAMBAL FERTILISERS AND CHEMICALS LTD.,
Rep. by its Managing Director, Corporate One, First Floor,
5 Commercial Centre, Jasola, New Delhi - 110025.
CIN No. L24124RJ1985PLC003293. ...RESPONDENT

PUBLIC NOTICE UNDER SECTION 373 (1) OF THE INDIAN SUCCESSION ACT, 1925

Whereas in the above Petition, Petitions applied for grant of Succession Certificates in their favour with respect to Petition Schedule Securities by allotting 1/2 share of the Petition Schedule Securities to each of the Petitioner. Whereas the above Petition is posted to 13.10.2023, and any person claiming rights in the Petition Schedule Securities shall attend the Court on the 13th day of October 2023, at 10:30 A.M. to defend the said Petition. By Orders of the Hon'ble Principal Senior Civil Judge Court, at Vijayawada vide its Orders dated 13.10.2023 in S.O.P.No.35 of 2023.

PETITION SCHEDULE SECURITIES

Shares of Respondent with Face Value of Rs.10/- (Rupees Ten Only) in the name of Vellampalli Satyanarayana.

Item No.	No. of Shares	Folio No.	Certificate Nos.	Distinctive Nos.
1	2000	E0028887	268235 to 268254	54727707 to 54729706
2	2100	E0028887	268214 to 268234	54725607 to 54727706
3	6900	E0028887	268255 to 268323	54729706 to 54736606
4	2500	E0018177	268255 to 268323	54729706 to 54736606
5	2400	E0008306	2022960 to 2022983	329562251 to 329564650
6	1900	E0309682	210282 to 210300	48932407 to 48934306

Phani Babu Yalamanchili *B.Tech., M.S., LL.B.*
ADVOCATE
Door No.56-15-3, Flat No.7, Madhuri Apartments, SGS Ashramam Street,
Patamata, Vijayawada - 520010. Mobile No. +91 8499008888

గుడివాడలో...

చల్లపల్లిలో...


పమిడిముక్కలలో...


ఉయ్యూరులో...

అవనిగడ్డలో...

కళ్లకు గంతలు కట్టుకుని నిరసన

ప్రజాశక్తి-గుడివాడ : టిడిపి నాయకుడు చంద్రబాబు నాయుడుకు న్యాయదేవత కళ్ళు తెరచి న్యాయం చేయాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం 26వ రోజు రూరల్ మండల నాయకులు కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ దీక్షలను టిడిపి పట్టణ, రూరల్, నందివాడ మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, దానేటి సన్మాసిరావు, సర్పంచ్ కాకరాల సురేష్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకలు పొట్లూరి వెంకట కృష్ణారావు, షేక్ జానీ షరీఫ్, నిమ్మగడ్డ వెంకటకృష్ణారావు, పొట్లూరి రమాదేవి, శొంటి నాగేశ్వరరావు, కర్రి వెంకటగిరి, చీకటి శేషగిరి, రేమల్లె రజనీకాంత్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** రాజకీయ కక్షతో చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు, అరెస్టులు చేయించి పైశాచిక ఆనందం పొందుతున్న జగన్మోహన్రెడ్డి కుతంత్రాలు, కుటిల రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని టీడీపీ మచిలీపట్నం పార్ల మెంటరీ అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు అన్నారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు, రిమాండ్కు నిరసనగా కాటూరులో టీడీపీ శ్రేణులు చేపట్టిన నిరసనదీక్ష ఆదివారంకు 26 రోజులకు చేరుకోగా బోడేప్రసాద్ తో కలసి దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. పార్టీ మండల కార్యదర్శి కాటూరు శరత్, పార్టీ నాయకులు వెంకటనారాయణ, సజ్జా సత్యనారా యణ, వి.చిట్టబ్బాయి, ఎం. భాగ్యలక్ష్మి, తెలుగు యువత మండల అధ్యక్షుడు కోడె హరీశ్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి.చల్లపల్లి :** చంద్రబాబును జగన్ కుట్రతో అరెస్టు చేయించారని తెలుగు యువత జిల్లా నాయకులు మోర్ల శివ అన్నారు. ఆదివారం సాయంత్రం చల్లపల్లి మండలం పురిటిగడ్డలో టీడీపీ నాయకులు బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు. మోర్ల శివ, ఎంపీటీసీ రాజులపాటి అంకమ్మ ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు అందచేశారు. టీడీపీ నాయకులు దేవభక్తుని గోపాలకష్ణ, కైతేపల్లి శీను, రాజులపాటి జగదీష్, తాతా సుబ్బారావు, పీతా నాగేశ్వరరావు, దేవన బోయిన నాంచారయ్య పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే దీక్షలు 26వ రోజుకు చేరు కున్నాయి. ఆదివారం దీక్షలో నాగాయలంక మండలం భావదేవరపల్లి కమ్మనమోల సంగమేశ్వరం గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు దీక్షలో పాల్గొన్నారు. దీక్షలను బుద్ధ ప్రసాద్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించి దీక్షలను ప్రారంభించారు. నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బండే కనకదుర్గ, మండల పార్టీ అధ్యక్షులు మెండు లక్ష్మణరావు, బావిరెడ్డి వెంకటేశ్వరరావు నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింప చేశారు. మండల ఉదయభాస్కర్, చందు పూర్ణచంద్రరావు, ముమ్మారెడ్డి రాజశేఖర, నల్లూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** ప్రజా వేదిక కూల్చివేసి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజల సొమ్మును దుర్వినియోగం చేశారని పామర్రు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా అన్నారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఆదివారం పమిడిముక్కలలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ల నారాయణ, జక్క శ్రీనివాస్‌రావు, కొమ్మర రామారావు, నాదెండ్ల సుబ్రహ్మణ్యం, గురివింద పల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు **ప్రజాశక్తి-గంపలగూడెం:** గ్రామంలో బాబు అరెస్టు నిరసిస్తూ, కాకడాలు వెలిగించి ఆదివారం రాత్రి నిరసన తెలుపుతూ, ప్రదర్శన చేశారు. జిల్లా పార్టీ సీనియర్ నాయకులు ఎనమద్ది నాగమల్లేశ్వరరావు సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామ వీధులలో ఈ ప్రదర్శన నిర్వహించారు. నాగమల్లేశ్వర మాటాడుతూ, వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు.

ఐఎంఎ అధ్యక్షునిగా ప్రమోద్

సెక్రటరీ

అధ్యక్షులు

ప్రజాశక్తి - హెల్త్ యూని వర్సిటీ :: ఇండి యన్ మెడికల్ అసోసి యేషన్లో వస్తున్న సంప్ర దాయాన్ని కొన సాగిస్తూ ఎన్నికను ఏకగ్రీవం చేయడం హర్షణీ యమని ఐఎంఏ విజయ వాడ చాప్టర్ కు నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన డా. ప్రమోద్ చలసాని అన్నారు. విజయ వాడలోని ఐఎంఏ భవనంలో ఆదివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఐఎంఏ ప్రధాన కార్యదర్శిగా డా. శివరాం అక్కినేని, ఉపాధ్యక్షులుగా డా. పీవీ దుర్గారాణి, డా. మహమ్మద్ ఉస్మాన్, ఆర్థిక కార్యదర్శిగా డా. వి. సురేష్, సంయుక్త కార్యదర్శులుగా డా. లోకా మోహనరావు, డా. వాసు కర్లపూడిలతో పాటు బీఎంఏ చైర్మన్ గా డా. మహబూబ్ షేక్, 30 మంది ఎగ్జిక్యూటివ్ సభ్యులను ఎన్నుకున్నట్లు పూర్వాధ్యక్షులు డా. ఎంఏ రహమాన్ తెలిపారు. అనంతరం ఐఎంఏ అజెండాలోని అంశాలు, తదుపరి కార్యాచరణపై చర్చించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

చావా రవి, కిరణ్

జయరాజ్, నాగరాజు

విజయవాడ : జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ ఏపీయూ డబ్ల్యూజే విజయ వాడ యూనిట్ సర్వసభ్య సమావేశం తీర్మానించింది. ఏపియూడబ్ల్యూజే అర్బన్ అధ్యక్షులు చావా రవి అధ్యక్ష తన ఆదివారం విజయవాడ గాంధీ నగర్‌లోని ప్రెస్ క్లబ్‌లో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమా వేశంలో ఏపీయూ డబ్ల్యూజే విజయవాడ కమిటీ, విజయవాడ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఏపీయూడబ్ల్యూజే విజయవాడ కమిటీ అధ్యక్షులుగా చావా రవి, కార్యదర్శిగా ఆర్ఎస్ కిరణ్ (వసంత్) పాటు ఆరుగురిని నూతన కార్యవర్గంగా ఎన్నుకున్నారు. అలాగే ప్రెస్‌క్లబ్ నూతన అధ్యక్షులుగా కంచల జయరాజ్ , కార్యదర్శిగా దాసరి నాగరాజు పాటు మరో ఆరుగురిని నూతన కార్యవర్గంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా ఎస్.కె.బాబు వ్యవహరించారు..

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-చల్లపల్లి. ఖాదర్ ఖాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పది మంది పేద విద్యార్థులకు రూ.75 వేలు ఆర్థిక సహాయం ఆదివారం అందచేశారు. చల్లపల్లి పూర్వ విద్యార్థి ఖాదర్ ఖాన్ పేరుతో ఆయన కుమారులు ఐదేళ్లుగా పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ట్రస్ట్ కార్యదర్శి మహమ్మద్ నజీరుద్దీన్ తెలిపారు. ఈ ఏడాది చల్లపల్లిలోని ఎస్.ఆర్.వై.ఎస్.పీ హైస్కూల్, జడ్పీ హై స్కూల్, విజయ హైస్కూల్, ఉర్దూ ఎంపీపీ స్కూల్ విద్యార్థులు పది మందికి ఈ సహాయం అందచేశారు. సంస్థ ప్రతినిధి మహమ్మద్ జహీరుద్దీన్ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందచేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'ప్రేరణ' గ్రంథం ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ : సామాజిక సమస్యలకు పరిష్కారంతో పాటు అటు ఉద్యమాల వాయిస్ కూడా వినిపించిన గ్రంథం 'ప్రేరణ' అని అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక బందరురోడ్డులో గల ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో ఆదివారం సాయంత్రం మల్లెతీగ సాహిత్యసేవా సంస్థ ఆధ్వర్యంలో కొమ్మవరపు విల్సన్ రావు కవితా సంపుటి 'దేవుడు తప్పిపోయాడు పై పీఠికలు, విశ్లేషణల వ్యాస సంకలనం 'ప్రేరణ' పరిచయ సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా వచ్చిన పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కవికి దొరికిన ప్రథమ శ్రోత అర్ధాంగి అని, మనిశాంతా స్నేహమైనవాడు విల్సన్ రావు అని ఆయన అన్నారు. సభకు ఓ యస్ డి టూ గవర్నమెంట్ చీఫ్ విప్ ఆంధ్రప్రదేశ్ శాసనసభ, సుప్రసిద్ధ రచయిత డా. ఎం.ప్రభాకర్ అధ్యక్షత వహించారు. ప్రేరణ పుస్తకాన్ని కవి భార్య శ్రీమతి కొమ్మవరపు రాజామణి గారికి అంకితమిచ్చారు. తొలి కాపీని చిరంజీవి సుధాకర్ కు అందజేశారు. పుస్తకాన్ని అరసం రాష్ట్ర అధ్యక్షులు ప్రసిద్ధ కవి అరసవిల్లి కష్ణ సమీక్షించారు. పుస్తక రచయిత కొమ్మవరపు విల్సన్ రావు కవి స్పందన తెలియజేయగా సభలో సీనియర్ జర్నలిస్టు అన్నవరపు బ్రహ్మయ్య తదితరులు మాట్లాడారు. పుస్తకంలో వ్యాసాలు రాసిన అనిల్ డ్యాని, ఘంటా విజయ్ కుమార్, మందరపు హైమవతి, విష్ణుభొట్ల రామకష్ణ, కె.విరమణమూర్తిలను సత్కరించారు. తొలుత మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ అధ్యక్షులు కలిమిశ్రీ కార్యక్రమ ఉద్దేశాన్ని చెప్పి, అతిథుల్ని వేదికపైకి ఆహ్వానించారు. సభానంతరం కవి సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళనంలో పలువురు కవులు తమ కవితల్ని వినిపించారు. కార్యక్రమాన్ని మల్లెతీగ ఉపాధ్యక్షులు చొప్పా రాఘవేంద్రశేఖర్ నిర్వహించారు.

అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

ప్రజాశక్తి-ఘంటసాల : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆదర్శవంతంగా తీసుకుని ముందుకు సాగాలని దివి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు అన్నారు. ఘంటసాల మండలం మల్లంపల్లి ఎస్సీ కాలనీలో ఆదివారం రాత్రి వెంకటేశ్వరరావు పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ పరిస్థితులు, తదితర విషయాలను చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివద్ధి పథకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. బడుగు బలహీన వర్గాల వారికి వైసీపీ ప్రభుత్వం అండగా ఉందని వెంకటేశ్వరరావు తెలిపారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరగా విగ్రహా ఏర్పాటుకు తనవంతు సహకారం అందిస్తానని,, అయితే గ్రామస్తులు ఒక కమిటీగా ఏర్పడి ఎలాంటి విగ్రహం కావాలి, తదితర విషయాలను నిర్ణయించాలని సూచించారు. కోన సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైసీపీ మండల ప్రధాన కార్యదర్శి దిరిశం పిచ్చేశ్వరరావు, మల్లంపల్లి ఎస్సీ కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విచక్షణారహితంగా చెట్లు నరికివేత

చెట్లు నరికివేసిన దృశ్యం

ప్రజాశక్తి-ఉయ్యూరు : వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి సంరక్షించాలని ప్ర భుత్వం, స్వచ్ఛంద సంస్థలు నెత్తి నోరు మొత్తుకుం టుంటే ఉయ్యూరులో మాత్రం ఇవే మి మాకు పట్టవని విద్యుత్ శాఖ, రోడ్లపక్కషాపుల వారు పచ్చగా పెరిగి నీడనిస్తున్న చెట్లను నరికి మోడు చేస్తున్నారు. పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా ఉయ్యూరు రో టరీ క్లబ్ ఆధ్వర్యంలో పది సంవత్సరాల క్రితం పట్టణంలో ప్రధాన రహదారి పొడవు నా ఇరువైపులా మొక్కలు నాటి ప్రతిరోజు నీరుపోసి పెంచారు. మొక్కలు పెరిగి పెద్ద పై చల్లని నీడనిస్తుండగా విద్యుత్ లైన్లకు తాకు తున్నాయన్న కారణంతో విద్యుత్ శాఖ సిబ్బందితో పాటు షాపుల యజమానులు కలసి మొదలకంటూ నరికి మోడు చేస్తున్నారు. షాపుల ముందు అడ్డుగా ఉంటున్నాయన్న కారణంతో ఆయా షాపుల యజమానులు విచ్చలవిడిగా చెట్లు నరికి మోడు చేస్తున్నా ఏప్రభుత్వ శాఖ అధికారి పట్టించుకోవడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ లైన్లకు తాకుతున్నాయన్న సాకుతో పచ్చని చెట్లను నరికిమోడుచేస్తున్న విద్యుత్ శాఖ ఏఈకి నోటీసులు ఇచ్చామని నగరపంచాయతీ కమిషనర్ వెంకటేశ్వరరా వు వివరణ ఇచ్చారు. అడ్డుగా ఉన్న కొమ్మలు నరకకుండా మొదలు వరకు నరకడం ఎమిటని నోటీసులో పేర్కొన్నామని, అదేవిధంగా షాపుల ముందున్న చెట్లను నరికి వేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటమని తెలిపారు.

రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు కాకతీయ - అపోలో విద్యార్థులు

ప్రజాశక్తి- నందిగామ : రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు నందిగామ కాకతీయ - అపోలో విద్యార్థులు ఎంపికయ్యారు. జిల్లా స్కూల్ గేమ్స్ సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల ఏడవ తేదీన పెనమలూరు, బ్లూమింగ్ డెల్ ఇంటర్నేషనల్ స్కూల్లో అండర్ -14, అండర్ -17 బాలబాలికల ఉమ్మడి కష్ణాజిల్లా సిమ్మింగ్ జట్టును ఎంపిక చేశారు. దీనిలో కాకతీయ - అపోలో విద్యార్థులు అండర్ -14 విభాగంలో కామా ప్రభు సాత్విక్ (ఫ్రీ స్టైల్ 50 మీటర్స్, బ్రెస్ట్ స్ట్రోక్ 50 మీటర్), సతరాజుపల్లి కీర్తన్ (ఫ్రీ స్టైల్ 50 మీటర్స్, 100 మీటర్స్, బ్యాక్ స్ట్రోక్ 50 మీటర్స్) విభాగంలో ఎంపికయ్యారు. అండర్- 17 విభాగంలో బోడావుల వరుణ్ సాయి (బ్యాక్ స్ట్రోక్ 50 మీటర్స్, ఫ్రీ స్టైల్ 50 మీటర్స్) విభాగంలో ఎంపికయ్యారు. అండర్ - 19 విభాగంలో కాకతీయ హెల్త్ క్లబ్ తరపున చల్లా దీపక్ (50 మీటర్స్ బటర్ఫ్లై, 50 మీటర్స్ బ్యాక్ స్ట్రోక్) విభాగంలో ఎంపికయ్యారు. ఉమ్మడి కష్ణా జిల్లా జట్టుకు పైన తెలిపిన కేటగిరిలో ఎంపికయ్యారని జిల్లా స్కూల్ గేమ్స్ సమైఖ్య కార్య నిర్వాహక కార్యదర్శి తోట అజయ్ కుమార్ తెలిపారు. విద్యార్థులను, శిక్షణ నిర్వాహకులు ఆకుల గోపీచంద్‌ను పాఠశాల చైర్మన్ కాపా రవీందర్ నాథ్, డైరెక్టర్ కాపా కార్తికేయ అభినందించారు.

ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : జీవితంలో ఎన్ని కష్టాలు ఎదరైనా ఎప్పుడూ సానుకూల దృక్పథమే ఉండాలి కానీ ప్రతికూల ధోరణితో కృంగిపోరాదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మన్మథరావు అన్నారు. ఆదివారం సూర్యారావుపేటలోని ఎం.జె.నాయుడు హాస్పటల్ 37వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మనిషిలో సానుకూల తత్వమనేది ఆరోగ్యాన్ని సైతం మెరుగుపరుస్తుందని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎం.జె.నాయుడు మాట్లాడుతూ తమ హాస్పటల్ గత 37 సంవత్సరాలుగా ఎంతో మందికి ఆరోగ్య సేవలను అందించినట్లు తెలిపారు. ఎం.జె.నాయుడు హాస్పటల్ ఫౌండేషన్ గౌరవ చైర్మన్ డాక్టర్ వావిలాల రజనీకాంత శర్మ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంకు మంచి స్పందన వచ్చిందన్నారు. నేడు ఎంతో మంది అనేక సమస్యలతో బాధపడుతున్నారని అటువంటికి సరైన వైద్య సేవలు, సలహాలు డాక్టర్ ఎం.జె.నాయుడు హాస్పటల్‌లో అందిస్తున్నారని ఈసందర్భంగా డాక్టర్ ఎం.జె.నాయుడు వైద్య బృందాన్ని అభినందించారు. హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మాధవీ నాయుడు, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ రవితేజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్షికోత్సవం సందర్భంగా పాఠశాల, కళాశాల విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు జస్టిస్ చేతుల మీదుగా బహుమతులు అందచేశారు.

మన్మధరావును సన్మానిస్తున్న దృశ్యం

12 నుంచి అంతరాష్ట్ర క్రికెట్ టోర్నీ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : అండర్ - 19 పురుషుల వన్డే క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఈనెల 12వ తేదీ నుంచి మంగళగిరి, మూలపాడు క్రికెట్ స్టేడియంలలోని మూడు వేదికల్లో ప్రారంభం కానున్నాయని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్.ఆర్.గోపీనాథ్ రెడ్డి తెలిపారు. మంగళగిరి అంతర్జాతీయ స్టేడియంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీ నుంచి 20వ తేదీ వరకు మూలపాడులో ఉన్న డీవీఆర్, సీపీ గ్రౌండ్, మంగళగిరిలోని ఏసీఏ అంతర్జాతీయ స్టేడియంలో ఢిల్లీ, మహారాష్ట్ర, బెంగాల్, మేఘాలయ, హైదరాబాద్, ఉత్తరాఖండ్ జట్లు ఈ టోర్నీలో పాల్గొంటాయని వెల్లడించారు. మ్యాచ్ తిలకించాలనే వారికి ఉచిత ప్రవేశం ఉంటుందన్నారు. మంగళగిరి స్టేడియంలో మరో ఆరు నెలల పాటు సందడి నెలకొనేలా మ్యాచ్‌లు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అభివద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను గుర్తించి బిసిసిఐ ఈ టోర్నీని రాష్ట్రానికి కేటాయించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్రికెట్ అభివద్ధికి అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, ఇందులో భాగంగానే రూ.15 కోట్లతో మంగళగిరి స్టేడియంలో ఫ్లడ్‌లైట్లు వేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ జాయింట్ సెక్రటరీ ఏ.రాకేష్, అపెక్స్ కౌన్సిల్ మెంబర్లు కె.వి.పురుషోత్తం రావు, ఎన్. గీత, గుంటూరు క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పప్పి, సీఈఓ డా. యం. వెంకట శివారెడ్డి, సెంట్రల్ జోన్ అకాడమీ కన్వీనర్ డి. రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గోపీనాథ్ రెడ్డి

ఎంఐతో దీపావళి సంబరాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అత్యంత నమ్మకమైన స్మార్ట్ ఫోన్ బ్రాండ్ ఎంఐ సియోమి దీపావళి పండుగ సందర్భంగా ప్రత్యేక ఆఫర్లను అందిస్తుందని సంస్థ ఛీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అనూజ్ శర్మ తెలిపారు. ఎం.జి. రోడ్డులోని ఎం.ఐ. షోరూమ్ నందు దీపావళి ఆఫర్ల బ్రోచర్‌ను ఆయన ఆవిష్కరించారు. సియోమి ఈదీపావళికి దిల్ సే స్మార్ట్ పేరుతో ఆఫర్లను అందిస్తుందని తెలిపారు. అన్ని స్మార్ట్ ఫోన్లపై ఆఫర్లతో పాటు ప్రత్యేక తగ్గింపు కూడా అందిస్తున్నామని తెలిపారు. ప్రతి ఏటా వివిధ పండుగల సందర్భంగా ఆఫర్లు ఇస్తున్నామని ఈఏడాది వినియోగదారుల కోసం పెద్ద ఎత్తున ఆఫర్లు ఇస్తున్నట్లు తెలిపారు.

అలరించిన డిజిటల్ పెయింటింగ్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ నగరంలో ఆర్ట్ స్థాయిని మోడ్రనైజ్ చేయాలనే ముఖ్య ఉద్దేశంతో నగరానికి చెందిన ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్, జాషువా సాంస్కృతిక వేదిక సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనుపోజు జయశ్రీ ప్రభాకర్ డిజిటల్ పెయింటింగ్ ఎగ్జిబిషన్ ఆదివారం విజయవంతంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి సిద్ధార్థ మహిళా కళాశాల డైరెక్టర్ డాక్టర్:టి.విజయ మహాలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు...సభని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ కొత్త పుంతలు తొక్కుతున్న ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని చిత్రకారులు చేస్తున్న అద్భుతాలు వర్ణణాతీతమన్నారు. ముఖ్యంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా పదికి పైగా పెయింటింగ్స్ అమ్ముడు పోవటం ద్వారా సరికొత్త రికార్డును ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ టీం లిఖించిందని అభినందించారు. డిజిటల్ పెయింటింగ్ కాంటెస్ట్‌లో చిన్నారులు చూపిన ప్రతిభ అమోఘమన్నారు. అనంతరం ఆత్మీయ అతిథిగా హాజరైన మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం ప్రతినిధి బి.ఆర్.తులసీరావు మాట్లాడుతూ ప్రస్తుత జనరేషన్ పిల్లలకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని సాంకేతికతో వారు తమ రెగ్యులర్ స్టడీస్‌కి సంబంధించిన ప్రోజెక్ట్ వర్క్స్ చేసుకోవచ్చని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా హాజరైన ఇన్నర్ వీల్ క్లబ్ మిడ్ టౌన్ ప్రెసిడెంట్ హరితా చౌదరి, జిజ్ఞాస ఇంటర్ఫేస్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ శ్రీ భార్గవ్ ది ఇండియన్, ఎలిమెంట్ స్కూల్ ఆఫ్ విజువల్ ఆర్ట్స్ డైరెక్టర్ పాలడుగు మహేష్‌లు చిన్నారులు డిజిటల్ పెయింటింగ్ నైపుణ్యాన్ని కొనియాడారు. అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ముందుగా సీనియర్ చిత్రకారులు అనుపోజు జయశ్రీ ప్రభాకర్‌ని ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ ఘనంగా సత్కరించారు, అనంతరం డిజిటల్ పెయింటింగ్ కాంటెస్ట్‌కి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన ఉప్పురాపల్లి వేణుగోపాల్, గిరిధర్ అరసవల్లి లకు ప్రత్యేక జ్ఞాపికలను అందజేసారు, అనంతరం డిజిటల్ పెయింటింగ్ కాంటెస్ట్‌లో గెలుపొందిన విజేతలకు ప్రసంశా పత్రాలను జ్ఞాపికలను అతిథుల చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమానికి ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ కన్వీనర్ సునీల్ కుమార్ అనుమకొండ, జాషువా సాంస్కృతిక వేదిక ప్రధాన కార్యదర్శి గుండు నారాయణరావులు పర్యవేక్షించగా కోకన్వీనర్ గిరిధర్ అరసవల్లి, కార్యక్రమ నిర్వాహకుడు స్ఫూర్తి శ్రీనివాస్, కోఆర్డినేటర్ ఎస్.పి.మల్లిక్,సుబ్బు ఆర్వీ, మహిళా విభాగం అధ్యక్షురాలు ఆమ్రపాలి, సంధ్యారాణి, సుధారాణి, స్వాతి పూర్ణిమ, వర్కింగ్ కమిటీ మెంబెర్స్ రమేష్ అర్కాల, శ్రావణ్ కుమార్, అనిల్ డ్యానీ లతో పాటు పలువురు సీనియర్ చిత్రకారులు యువ చిత్రకారులు పాల్గొన్నారు.

జ్ఞాపికలు అందజేస్తున్న దృశ్యం

నర్సరీల అనుమతులపై వ్యవసాయాధికారి ఆగ్రహం

ప్రజాశక్తి కథనాలకు స్పందన

ప్రజాశక్తి - గంపలగూడెం : ఇటీవల ప్రజాశక్తి దినపత్రికలో వెలువడిన నర్సరీలు 43 లైసెన్సులు మూడు అనే కథనంపై జిల్లా వ్యవసాయ అధికారులు స్పందించారు. ఈ విషయమై జిల్లా వ్యవసాయ అధికారి (డీఏవో) నాగమణిమ్మ స్పందించి, గంపలగూడెం మండల పర్యటన చేశారు. ఊటుకూరులో నర్సరీల యజమానులను సమీకరించి సీరియస్ అయినట్లు తెలిసింది. 43 నర్సరీలు మండలంలో అడ్డగోలుగా కొనసాగుతుండగా కేవలం మూడింటికి మాత్రమే విత్తన లైసెన్స్ ఉండటం ఏమిటని ఆగ్రహం చెందారు. యజమానులతో ఇదేవిధంగా కొనసాగితే తీవ్రమైన చర్యలకు గురవుతారని హెచ్చరించినట్లు తెలిసింది. ఊటుకూరు రైతు భరోసా కేంద్రంలో ఈ సమావేశం జరగ్గా, సదరు నకిలీ నర్సరీల యజమానులు త్వరితగతిన లైసెన్స్‌కు అర్జీ చేసుకునేందుకు కదిలారు..

సాయం అందచేస్తున్న జనసేన

వేతనాలు చెల్లించడంలో జాప్యం తగదు

ప్రజాశక్తి- నందిగామ : ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్‌ల నెలవారీ వేతనాలు ప్రతినెల జరిగే జాప్యాన్ని నివారించాలని పిఆర్టియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు షేక్ షేక్ నవాబ్ జాని, సోలా రాఘవ రాజులు డిమాండ్ చేశారు. ఆదివారం నందిగామ వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈ నెల 8వ తేదీ వచ్చినప్పటికీ రాష్ట్రంలో కొన్ని శాఖలకు మినహా మిగిలిన ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఇంకా 80 శాతం మంది వరకు జీతాలు చెల్లించాల్సి ఉందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికీ పొజిషన్ ఐడీలు సరిగా లేని కారణంగా జూన్ నెలలో బదిలీ కాబడిన ఉపాధ్యాయులతో పాటు పాత స్టేషన్లో పనిచేసే ఉపాధ్యాయులకు గత నాలుగు నెలలుగా అనగా జూన్, జూలై, ఆగస్టు,సెప్టెంబర్ నెలలకు సంబంధించి వేతనాలు నేటికీ జమ కాలేదని వారు తెలిపారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా చేస్తుందో లేదా టెక్నికల్ సమస్యల వల్ల చేస్తుందో కానీ ఉపాధ్యాయులు మాత్రం ఎంతో ఇబ్బందులకు గురవుతున్న వాస్తవాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. గత మార్చి నుండి ఇవ్వవలసిన పిఎఫ్, ఎపిజిఎల్ఐ లోన్లు పార్ట్ పేమెంట్ సొమ్ములను కూడా తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఉన్న పాత బకాయిలను సెప్టెంబరు 30 నాటికి విడుదల చేస్తామని ప్రభుత్వం ఉద్యోగ సంఘ నాయకులతో చర్చించిన సంగతి తెలిసిందే, ఐనప్పటికీ పరిస్థితిలో మార్పు లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులకు రావాల్సిన పాత బకాయిలను వెంటనే విడుదల చేయాలని నవాబ్ జాని రాఘవ రాజు డిమాండ్ చేశారు.

బియ్యం వితరణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక 48వ డివిజన్ బ్రహ్మంగారిమఠం కొండ ప్రాంతంలో నిరుపేద కుటుంబానికి చెందిన గూడేల మోహన్ అతి చిన్న వయసులో మరణించారు. ఆదివారం మోహన్ కుటుంబానికి 50 కేజీల బియ్యంను జనసేనపార్టీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్ పోతిన మహేష్ చేతుల మీదుగా బ్రహ్మంగారిమఠం జనసేన టీం ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ సభ్యులు తమ్మిన రఘుబాబు, కొరగంజి సాంబ, పిల్లా నాగరాజు, మంతెన దుర్గాప్రసాద్, సూరత్ దుర్గారావు. పిల్లా దీపక్, జనసేన 48వడివిజన్ అధ్యక్షులు కొరగంజి వెంకట రమణ, ప్రధాన కార్యదర్శి దాసిన జగదీష్, సంయుక్త కార్యదర్శి గూడేల రవి తదితరులు పాల్గొన్నారు.

ఎం.జి.మోటార్స్ పండుగ ఆఫర్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎం.జి. మోటార్స్ ఇండియా 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రత్యేకంగా పండుగ ఆఫర్లను అందిస్తున్నట్లు సంస్థ రీజనల్ ప్రథినిధి రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. కంపెనీకి చెందిన ఎలక్ట్రిక్ ఇంటర్నెట్ ఎస్‌యువి కారు కొత్త ధరలను ప్రకటించినట్లు తెలిపారు. ఎంజి ప్లాగ్ ఇవి కారు రూ.22.88 లక్షలుకాగా ఎక్స్‌క్లూజివ్ ప్రో వేరియంట్లకు వరుసగా రూ.24.99 లక్షలు, రూ.25.89 లక్షలుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఆకర్షణీయమైన ప్రారంభ ధరతో అందిస్తున్నామని తెలిపారు. విజయవంతమైన ఎస్‌యూవి 50 కెడబ్ల్యుహెచ్ సెల్ బ్యాటరీతో వస్తుందన్నారు. ఎం.జి. హెక్టర్ కారు ప్రత్యేక వార్షికోత్సవ ధరలను ప్రకటించినట్లు తెలిపారు.

పెట్రోల్ వేరియంట్ రూ.14.72 లక్షలు, డీజిల్ వేరియంట్ రూ.17.98 లక్షలుగా నిర్ణయించినట్లు తెలిపారు. వీటిలో రూ.50 వేలు ఆకర్షణీయమైన ఎక్సేంజ్ బోనస్‌తో ప్రారంభమవుతుందని వాహన దారులు సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. వివరాలకు నగరంలోని ఎ ం.జి. మోటార్స్ కార్యాలయం నందు సంప్రదించవచ్చని తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.